VISALAANDHRA' VIJAYAWADA'-Phone No. 376

4 పేజీలు ఒక అణా. రిజిష్టరు నెం A 193

### ద్విభాషా రాష్ట్రం నిర్మించాలని ఆంధ్రశాసనసభలో అనధికారతీర్మానం

కర్నూలు, ఫిబ్రవరి 23

ద్విభాషా రాష్ట్రాన్ని ఏర్పరచాలని కోరుతూ కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. [illegible] ఆంధ్ర శాసనసభలో ప్రతిపాదించిన తీర్మానానికి అనధికార [illegible] స్థానం కల్పించారు. ఈ తీర్మానం మార్చి 1 వ తేదీన చర్చకు వస్తుంది.

విశాలాంధ్ర

సంపుటి 4 ★ విజయవాడ: శుక్రవారం ఫిబ్రవరి 24; 1956 ★ సంచిక 335

### రైల్వే బడ్జెట్‌లో ఆంధ్రకు కేటాయింపులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

[illegible] - గుంటూరు మధ్య [illegible] కేటాయించారు. గుంతకల్లు [illegible] రు. 24 [illegible] రు. 6 కోట్లు [illegible] రు. 20 లక్షలు, [illegible] రు. 21 లక్షలు [illegible]. (వి. ప్ర.)

# రైల్వే రవాణా చార్జీలలో రూపాయికి మరొక అణా చొప్పున హెచ్చింపు

## ప్రజాసభలో 1956-57 రైల్వే బడ్జెటును ప్రవేశపెడుతూ శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రకటన

### క్రమేణా మూడవ తరగతిని రద్దు చేయటం సంకల్పించినట్లు వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

రైల్వే రవాణా ఛార్జీలను రూపాయికి అణా చొప్పున పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు రైల్వేమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు ప్రజాసభలో రైల్వే బడ్జెటును ప్రవేశపెడుతూ ప్రకటించారు.

రైళ్ళలో క్రమేణా మూడవ తరగతిని రద్దుచేసి, దానికి రెండవ తరగతి అని పేరు పెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రైల్వే మంత్రి తెలియజేశారు. ప్రయాణీకులు నిద్రపోవడానికి [illegible] ఒకటే రెండు [illegible] చెప్పారు.

రెండో పంచవర్ష ప్రణాళికలో రైల్వేల అభివృద్ధికి కావాల్సిన రు. 1125 కోట్లలోను షుమారు మూడోవంతు ధనాన్ని రు. 375 కోట్లు ఆదాయంమాత్రమే రైల్వేల మీద వస్తుందని చెప్పారు.

రైల్వేమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి 1956-57 సంవత్సరానికి రైల్వే బడ్జెటును ప్రవేశపెడుతూ యీక్రింది విషయాలు తెలియజేశారు:

రైళ్ళలో సరుకుల ఎగుమతికి వసూలుచేసే ఛార్జీలపై యికనుండి రూపాయికి అణా చొప్పున అదనంగా వసూలు చేస్తారు. ఈ సర్‌ఛార్జినుండి ఆహారధాన్యాలు, పప్పుధాన్యాలు, పశుగ్రాసము, ఎరువులు, ఖాదీ, వార్తాపత్రికలు, పుస్తకాలు, న్యూస్‌ప్రింట్‌లను మినహాయించారు.

54-55 రైల్వే బడ్జెటులో అనుకున్నదానికంటె రు. 9.1 కోట్లు అదనంగా ఆదాయం వచ్చింది. రవాణా ఛార్జీలవలన రు. 286.78 కోట్లు ఆదాయం వచ్చింది. ఇది అంతకు ముందు సంవత్సరంకన్న రు. 8.98 కోట్లు ఎక్కువ. మామూలు నిర్వహణ ఖర్చుల క్రింద రు. 205.87 కోట్లు ఖర్చు అయింది. రివైజుడు అంచనాలకన్న ఖర్చు రు. 3.1 కోట్లు పెరిగింది.

[illegible]వలన, ఢిల్లీలో జరిగిన పారిశ్రామిక వస్తుప్రదర్శనం వలన రైల్వే ప్రయాణం మైళ్ళలో లెక్కకట్టిచూస్తే గత సంవత్సరంమీద నూటికి 7½ వంతులు పెరిగింది. ప్రయాణీకుల నుండి వసూలైన మొత్తం రు. 108¾ కోట్లు. రూ 104¼ కోట్లు మాత్రమే వసూలు అవుతుందని మొదట్లో అంచనాలు వేశారు.

రైల్వేలో సరుకుల రవాణా వలన వచ్చే ఆదాయంలో అంచనాలకంటె రు. 16.1 కోట్లు ఎక్కువగా వచ్చింది. 55-56 సరకుల రవాణా మూలంగా మొత్తం రు. 314.1 కోట్లు వసూలైంది. 56-57 లో రు. 345 కోట్లు ఆదాయం వస్తుందని అంచనావేశారు.

#### గొలుసులాగి రైళ్ళు ఆపటం ఎక్కువ అయిందట

ఇటీవల రైల్వేస్టేషన్‌లలో జరిగిన విధ్వంసక కార్యక్రమాలను శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఖండించారు. వీటివలన 40 రైల్వేస్టేషన్లు ధ్వంసమయ్యాయని చెప్పారు.

గొలుసులాగి రైళ్ళను ఆపడంకూడా పెరిగిందన్నారు. 1955 లో గొలుసులాగి రైళ్ళనాపినందుకు అధికారులు 40 వేల కేసులు పెట్టారనీ, వీటిలో అనేకభాగం తూర్పురైల్వే, ఈశాన్య రైల్వేలలోను జరిగాయని రైల్వేమంత్రి తెలియజేశారు.

రైల్వే శాఖవారు ప్రయాణీకులకు ఎటువంటి సౌకర్యాలు కల్పించ దలచారో సూచనప్రాయంగా తెలియజేస్తూ [illegible] అక్టోబరు 2 వ తేదీనుండి రెండు ఎయిర్ కండిషన్ [illegible] ప్రవేశపెడతారు.

ఒకటి ఢిల్లీ-బొంబాయి మార్గంలోను రెండవదానిని మద్రాసు-కలకత్తా మార్గంలోను నడుపుతారు. ఈ బళ్ళు వారానికి రెండుసార్లు నడుస్తాయి.

#### రెండో ప్రణాళికలో రైల్వేలపై ఖర్చు

రైల్వే బడ్జెటులో, ఆదాయానికీ, రాబోయే పంచవర్ష ప్రణాళికలో రైల్వేల అభివృద్ధికి ఖర్చుచేయాల్సిన ధనానికీ మధ్య వున్న వ్యత్యాసాన్ని పూడ్చటానికిగాను రైళ్ళలో సరకుల రవాణా ఛార్జీలను పెంచవలసి వచ్చిందని లాల్ బహదూర్ శాస్త్రి చెప్పారు.

రైల్వేమంత్రి యింకా యిలా చెప్పారు:

గడచిన ప్రణాళికలో రైల్వేల అభివృద్ధికి రూ 1125 కోట్లు కేటాయించారు. కాని దీనిలో రూ. 375 కోట్లు మాత్రమే రైల్వేల నుండి వసూలవుతుంది. ఈ లోటును పూడ్చడానికి, అవసరమైతే యింకా ఎక్కువ మొత్తం రాబట్టి రవాణా సౌకర్యాలను గూర్చి ప్రస్తుతం వేసిన తక్కువ అంచనాలను, మొదట్లో ప్రణాళికా సంఘం తయారుచేసిన అంచనాలకు మధ్య వ్యత్యాసాన్ని తగ్గించడానికి రైల్వేశాఖ ప్రయత్నిస్తుంది.

రెండో ప్రణాళికలో రైల్వేలకు కేటాయించిన మొత్తాన్ని రు. 1490 కోట్లనుండి రు. 1125 కోట్లకు తగ్గించారు. ప్రయాణీకుల సౌకర్యాలను, రవాణా సౌకర్యాలను గూర్చి మొదట ప్రణాళికా సంఘం వేసిన అంచనాలకంటె తగ్గించాల్సి వచ్చినందుకు రైల్వే శాఖ కంటె ప్రణాళికా సంఘం వారే ఎక్కువ ఆందోళన వెలిబుచ్చుతున్నారు.

### త్రిభాషా రాష్ట్రంగా పంజాబు పునర్నిర్మాణం

#### అకాలీ ప్రతినిధివర్గానికి భారత ప్రభుత్వ నాయకుల ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

పంజాబీ, హిందీ, పహారీ - ఈ మూడు భాషలు మాట్లాడే ప్రాంతాలతో పంజాబును త్రిభాషా రాష్ట్రంగా పునర్నిర్మాణించాలన్న ప్రతిపాదనను అకాలీ ప్రతినిధులకు భారత ప్రభుత్వం నేటి సంప్రదింపులలో సూచించినట్లు తెలుస్తోంది.

ప్రభుత్వ నాయకులు నేడు అకాలీ నాయకులతో పంజాబు సమస్యపై సంప్రదింపులను ప్రారంభించారు.

ఈ మూడుభాషా ప్రాంతాలతో ఏర్పడే రాష్ట్రానికి ఒకే శాసనసభ వుంటుంది. మూడు ప్రాంతాలకు వేరువేరు [illegible] సంఘాలుంటాయి. అయితే వీటి స్థానం చట్టంలో పొందుపరచబడదు. అవి సలహాసంఘాలుగా మాత్రమే పనిచేస్తాయి.

కేంద్రప్రభుత్వం తయారుచేసిన ఈ పథకాన్ని ఈవేళ అకాలీనాయకులతో జరిపిన రెండున్నర గంటల సమావేశంలో పండితపంత్ వివరించారని తెలుస్తోంది.

నేటి సంప్రదింపులు మౌలానా ఆజాద్ ఇంటివద్ద జరిగాయి. ప్రభుత్వం తరపున నెహ్రూ, ఆజాద్, పంత్ లు మాట్లాడారు. అకాలీ ప్రతినిధివర్గం తరపున మాస్టర్ తారాసింగ్ మాట్లాడారు.

మండల సలహాసంఘాల ప్రతిపాదనపట్ల అకాలీవర్గాలు ఆశాభంగాన్ని వెల్లడించినట్లు తెలుస్తోంది. పంజాబు, పెప్సు, హిమాచలప్రదేశ్ లతో నూతన పంజాబురాష్ట్రం ఏర్పడాలని కమిషన్ చేసిన సూచనకూ ఈ ప్రతిపాదనకు భేదం లేదని వారంటున్నారు. చట్టస్థానంలేని ఈ సంఘాలకు ప్రాముఖ్యం లేదనికూడా వారు భావిస్తున్నారు.

సంప్రదింపుల అనంతరం అకాలీ నాయకులను పత్రికలవారు కలుసుకోగా ఇప్పుడు తాము చెప్పేదేమీ లేదన్నారు. సంప్రదింపులు మళ్ళీ రేపు సాయంత్రం జరుగుతాయనీ, అవసరమైతే సంప్రదింపులు మరొక రోజు పొడిగించబడవచ్చునని మాత్రమే చెప్పారు.

### "నార్ల"వారికి రాజ్యసభ సభ్యత్వం

#### అభ్యర్థిగా నిలబెట్టడానికి ఆంధ్రకాంగ్రెసువారి నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

రాజ్యసభ ఉపఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించడానికి కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు రేపు ఇక్కడ సమావేశం కానున్నది. ఆంధ్ర నుండి ఎన్నుకోవలసినవారిలో శ్రీ రమణ ([illegible]) శ్రీ [illegible] (కాంగ్రెసు) శ్రీ నార్ల వెంకటేశ్వరరావు (ఆంధ్రప్రభ సంపాదకుడు) గార్ల పేర్లను ఆంధ్ర కాంగ్రెసు [illegible] వారు సిఫారసు చేశారు. అయితే వారిలో అభ్యర్థిగా ఎవరిని సూచించారో తెలియలేదు. (వి.ప్ర.)

[illegible] వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు వుండబోదని రిజర్వు బ్యాంకు ప్రకటించింది.

### జీతాల సత్యాగ్రహం

విజయవాడ రైల్వే గుమాస్తాల నిర్ణయం

విజయవాడ, ఫిబ్రవరి 22

మార్చి 1వ తేదీనుండి 5 రోజులపాటు జీతాలు, అలవెన్సులు పుచ్చుకోకుండా సత్యాగ్రహం చేయాలని విజయవాడలో పనిచేసే రైల్వే గుమాస్తాలు నిర్ణయించారు. ఒకవేళ జీతాలివ్వడం మార్చి 1 [illegible] వచ్చే ఆరోజునుండి అయిదు రోజులపాటు సత్యాగ్రహం చేయాలని తీర్మానించారు.

అఖిలభారత రైల్వే గుమాస్తాల సంఘాన్ని ప్రభుత్వం గుర్తించాలనీ, గుమాస్తాలకు వేతన నిర్ణయక సంఘం సిఫార్సుల ప్రకారం జీతాలు యివ్వాలనీ చాలకాలంనుండి రైల్వే గుమాస్తాలు ఆందోళన చేస్తున్నారు. కాని రైల్వే మంత్రిత్వశాఖ ఈ కోర్కెలు సమంజసమైనవంటూనే అనుమతించ నిరాకరించింది. ప్రభుత్వ వైఖరికి నిరసన తెలియజేయుటానికిగాను రైల్వే గుమాస్తాలందరూ అయిదురోజులపాటు సత్యాగ్రహం చేయాలని జనవరి 21 వ తేదీన విశాఖలో జరిగిన అఖిలభారత రైల్వే గుమాస్తాల సంఘం తీర్మానించింది.

విజయవాడ రైల్వే గుమాస్తాల సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. సత్యనారాయణగారి అధ్యక్షతన స్థానిక రైల్వే గుమాస్తాలు ఫిబ్రవరి 20న సమావేశమై జీతాల సత్యాగ్రహం చేయాలని కేంద్ర సంఘం యిచ్చిన పిలుపును పాటించాలని తీర్మానించారు. సమావేశంలో దక్షిణ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ విజయవాడ శాఖ కార్యదర్శి శ్రీ సర్వశ్రీ సూర్యనారాయణమూర్తి, శ్రీయుతులు సి. శివరామశర్మ, కె.పి. కృష్ణమూర్తి, లక్ష్మణమూర్తి, సి. హెచ్. కృష్ణమూర్తి, ఎ. సింహాద్రి ఆచారి, బి. యల్. నరసింహారావు గార్లు తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించారు. బ్రాంచి కార్యదర్శి శ్రీ ఇ. యస్. వెంకట్రామన్ గారి అభివందనాలతో సభ ముగిసింది.

### రాజ్యసభకు కాంగ్రెస్ కార్యదర్శి పోటీ

తిరుకొచ్చిన్ ప్రదేశ్ కాంగ్రెస్ నిర్ణయం

ఎర్నాకుళం, ఫిబ్రవరి 22

రాజ్యసభకు జరుగబోతున్న ఉపఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థిగా తిరువాన్కూర్ - కొచ్చిన్ రాష్ట్రం నుండి కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ కె. పి. మాధవన్ నాయర్ పోటీ చేస్తారు. నేడిక్కడ జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు, శాసన సభా పార్టీ సంయుక్త సమావేశం ఈ నిర్ణయం తీసుకొన్నది.

ఈ రాష్ట్రానికి గల రెండు స్థానాలకు ఒక స్థానానికి మాత్రమే పోటీ పెట్టడానికి కాంగ్రెసు పార్టీ నిర్ణయించింది.

### అహ్మదాబాద్ జిల్లాలో పోలీసు కాల్పులు

ఇద్దరి మరణం

ముగ్గురి అరెస్టు

అహ్మదాబాద్, ఫిబ్రవరి 22

అహ్మదాబాద్ జిల్లాలోని [illegible] గ్రామంలో నిన్న పోలీసులకు, గ్రామస్థులకు మధ్యజరిగిన ఘర్షణల సందర్భంలో ముగ్గురు వ్యక్తులను పోలీసులు నేడు అరెస్టు చేశారు.

మద్యపాన నిషేధ శాఖకు చెందిన పోలీసుదళం ఆ గ్రామంపై దాడి చేయగా, ఆ గ్రామస్థులు పోలీసులను ప్రతిఘటించారనీ, దానిపై ఆత్మరక్షణ కోసం పోలీసులు కాల్పులు జరిపారనీ, ఆ కాల్పులలో ఇద్దరు చనిపోయారనీ అందులో ఒకరు స్త్రీ అనీ ప్రభుత్వ ప్రకటన తెల్పుతోంది.

ఆ సంఘర్షణలో పోలీసు ఇనస్పెక్టరుకు గాయాలు తగిలాయనీ, ఆయన పరిస్థితి గడ్డుగా వుందనీ తెలుస్తోంది.

### బొంబాయి సమస్యపై పునరాలోచన

శ్రీ దేవగిరికర్ అభ్యర్థనకు ప్రధాని నెహ్రూ తిరస్కృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

బొంబాయిని కేంద్రపాలిత ప్రాంతం చేయాలని అధిష్టానవర్గం వారు చేసిన నిర్ణయాన్ని పునరాలోచించవలసిందిగా మహారాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ [illegible] కర్ ప్రధాని నెహ్రూను కోరారనీ, ఆ కోరికను ఆయన తిరస్కరించారనీ తెలుస్తోంది.

### ఫ్రెంచి మంత్రి భారతదేశ సందర్శనం

పారిస్, ఫిబ్రవరి 23

ఫ్రెంచి విదేశాంగమంత్రి క్రిస్టియన్ పినో త్వరలోనే ప్రధాని నెహ్రూను కలుసుకోగలరని తెలుస్తోంది. కరాచీలో మార్చి 6 న జరుగనున్న ఆగ్నేయాసియాకూటమి దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి ఆయన హాజరవుతున్నారు. ఆ సందర్భంలోనే ఆయన భారత ప్రధానిని కలుసుకొంటారట.

### సమ్మెలూ, లాకౌట్లూ ఐదేళ్ళవరకు బంద్

నాగపూర్ కాగితం మిల్లు యజమానులకు - కార్మికులకు ఒప్పందం

నాగపూర్, ఫిబ్రవరి 23

నాగపూర్‌వద్ద గల న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీ యజమానులకు - కార్మికులకు ఐదుసంవత్సరాలవరకు సమ్మెలూ, లాకౌట్లూ ప్రకటించరాదని ఒక ఒప్పందం కుదిరింది.

### మొత్తం ఆదాయం 345 కోట్లు: మిగులు 22 కోట్ల 99 లక్షలు

అంకెలు కోట్ల రూపాయలలో

| | అసలు జమాఖర్చులు 1954-55 | బడ్జెటు అంచనా 1955-56 | రివైజ్డ్ అంచనా 1955-56 | బడ్జెట్ అంచనా 1956-57 |
|---|---|---|---|---|
| రవాణామీద మొత్తం ఆదాయం | 286.78 | 292.50 | 314.10 | 345.00 |
| నిర్వహణ వ్యయం | 206.09 | 206.80 | 214.41 | 224.80 |
| చిల్లర వ్యయం | 6.63 | 7.49 | 8.95 | 13.04 |
| అరుగుదల | 30.00 | 59.00 | 45.00 | 45.00 |
| నికర రైల్వే ఆదాయం | 242.72 | 249.29 | 268.36 | 282.84 |
| డివిడెండు మొత్తం | 34.96 | 36.07 | 36.16 | 39.67 |
| నికరమైన మిగులు | 9.10 | 7.14 | 9.58 | 22.99 |

### పెట్టుబడిదారీ దేశాలను మించి సర్వతోముఖాభివృద్ధి సాధన

#### రష్యా ఆరవపంచవర్ష ప్రణాళికలక్ష్యంపై సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 20 వ మహాసభలో ప్రధాని బుల్గానిన్ ప్రసంగం

మాస్కో, ఫిబ్రవరి 21

సోవియట్ యూనియన్ తలపెట్టిన ఆరవ పంచవర్ష ప్రణాళికాకాలంలో పారిశ్రామికోత్పత్తి మొత్తంమీద నూటికి 60 వంతులు, ఉత్పత్తి సాధనాలు నూటికి 70 వంతులూ, వాడకం వస్తువులు నూటికి 60 వంతులూ పెరుగ గలవని ప్రధాని బుల్గానిన్ సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 20 వ మహాసభలో పంచవర్ష ప్రణాళిక విశేషాలను వివరిస్తూ పేర్కొన్నారు.

ప్రణాళిక అమలు జరిగిననాటికి ఇనుము కరిగింపు ఏటా 5 కోట్ల 30 లక్షల టన్నులు వుంటుందనీ, ఉక్కు ఉత్పత్తి 6 కోట్ల 83 లక్షల టన్నులు వుంటుందనీ, బొగ్గు 59 కోట్ల 30 లక్షల టన్నులు ఉత్పత్తి అవుతుందనీ, నూనె 13 కోట్ల 50 లక్షల టన్నులుంటుందనీ, విద్యుచ్ఛక్తి 32 వేలకోట్ల [illegible] ఉత్పత్తి కాగలదనీ బుల్గానిన్ పేర్కొన్నారు.

(బుల్గానిన్ ప్రసంగాన్ని సంగ్రహంగా మాత్రమే పాఠకులకు లోగడ అందించినాం. ఇప్పుడు వివరంగా ఇస్తున్నాం. సం॥)

ఈ ప్రణాళికాకాలంలో అణువిద్యుత్కేంద్రాలను కూడా నిర్మిస్తారనీ, వాటి ఉత్పత్తి 25 లక్షల కిలోవాట్లు ఉండగలదనీ ఆయన అన్నారు. [illegible] పనులకోసం ఒక అణుశక్తి యంత్రాన్నికూడా ఈ కాలంలో తయారు చేస్తున్నారు.

ఆయన ఇంకా ఇలా వివరించారు:

స్వయంచలిత యంత్రాలద్వారా ఉత్పత్తి పెంచడానికీ, కొత్త స్వయంచలిత యంత్రాలనేకం స్థాపించడానికీ ఈ ప్రణాళికలో ప్రాముఖ్యం [illegible]. 6500 [illegible] 8700 [illegible] ప్రణాళికలో [illegible].

[illegible] తీర్మానించిన పథకాలను ఆయన విపులంగా వివరించి, ఈ పథకాల విజయంకోసం పూర్తిగా కార్మికులూ, సమష్టి [illegible] మేధావులూ అయిన ప్రజలు కూడా, శ్రద్ధాసక్తులతో వాటికి పనిచేయాల్సి వుంటుందని బుల్గానిన్ పేర్కొన్నారు.

ఆయనింకా ఇలా అన్నారు:

ఈ ఆరవ పంచవర్ష ప్రణాళికను తయారుచేసేటప్పుడు కేంద్ర కమిటీవారు వేలాది కార్మిక సంఘాల సలహాలను పాటించారు. ఈ ప్రణాళికను ప్రచురించిన తర్వాత దాన్ని గురించి [illegible], ఫ్యాక్టరీలలో విపులమైన చర్చలు జరిగాయి.

#### వాడకం వస్తువుల ఉత్పత్తి

విద్యాప్రమాణాన్ని పెంపొందించడానికి కొత్త కృషి సాగుతుంది. అన్ని రంగాలలోనూ సాంకేతిక నిపుణుల సంఖ్యను పెంచడానికి కూడా కృషి జరుగుతుంది. [illegible] సంవత్సరాలలోనూ [illegible] సంఖ్య క్రమంగా [illegible]. 1940 నాటి నగరాల సంఖ్యలో [illegible].

సోవియట్ ప్రజల జీవనస్థాయి బాగా పెరుగుతుంది. ఇప్పుడు 1950 నాటికంటే వాడకం వస్తువుల [illegible] నూటికి 50 వంతులు పెరుగుతుంది. ఉన్ని బట్టలూ, నూలుబట్టలూ, పాదరక్షలూ, రేడియోలూ, [illegible]

(మిగతా 2వ పేజీలో)

### ‘దేశదేశాల విప్లవోద్యమ అనుభవాల క్రోడీకరణే కృశ్చేవ్ నివేదిక’

#### చైనా కమ్యూనిస్టు పార్టీపత్రిక సంపాదకీయ వ్యాఖ్య

#### ఆ నివేదికను శ్రద్ధతో అధ్యయనం చేయాలని కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలకు ఉద్బోధ

పెకింగ్, ఫిబ్రవరి 19

వివిధదేశాలలోని విప్లవోద్యమాల అనుభవాన్ని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రథమకార్యదర్శి కృశ్చేవ్ తన నివేదికలో చక్కగా క్రోడీకరించారనీ, అది అత్యంత చారిత్రక ప్రాధాన్యం గల నివేదికనీ చైనా కమ్యూనిస్టుపార్టీ పత్రిక "పీపుల్స్ డెయిలీ" నేడు సంపాదకీయ వ్యాసంలో వ్యాఖ్యానించింది.

"వివిధ దేశాలలోని విప్లవోద్యమాల అనుభవాలను కామ్రేడ్ కృశ్చేవ్ క్రోడీకరించి, మార్క్సిజం-లెనినిజాన్ని సృజనాత్మకంగా అభివృద్ధి చేశారు. సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ 20 వ మహాసభ ముందు రానున్నకాలంలో సోవియట్ జనానికి అనుసరించవలసిన మార్గాన్ని మాత్రమే కాక, [illegible] అంతర్జాతీయ [illegible] మార్క్సిజం-లెనినిజం [illegible] అనుసరించవలసిన సర్వతోముఖాభివృద్ధి సాధనకు మార్గాన్ని సూచిస్తున్న" దంటూ "పీపుల్స్ డెయిలీ" తన సంపాదకీయ వ్యాసంలో పేర్కొన్నది.

కృశ్చేవ్ సమర్పించిన నివేదిక "అత్యంత చారిత్రక ప్రాధాన్యం" కలిగి వున్నట్లు [illegible] ఆ వ్యాసం స్పష్టం చేస్తోంది.

"చైనా, భారత్, బర్మా, ఈజిప్టు మొదలగు దేశాలవంటి వలస [illegible] శ్రృంఖలాలనుంచి [illegible], ప్రపంచ శాంతి స్థాపనకై ఎనలేని కృషి చేస్తున్నాయి. మరికొన్ని ఇతర దేశాలుకూడా తమ జాతీయ స్వాతంత్ర్యం కొరకు వీరోచిత పోరాటాలు సాగిస్తున్నాయి" అని ఆ వ్యాసం [illegible]

ఆ వ్యాసంలో ఇంకా ఇలా వుంది: "19 వ పార్టీ మహాసభానంతరం సోవియట్ కమ్యూనిస్టుపార్టీ [illegible] నాయకత్వం పొంది, మరింత సుసంఘటిత మైంది. కామ్రేడ్ కృశ్చేవ్ నివేదికలో [illegible] నిర్మాణంపై గల భాగం అన్ని దేశాలలోని సోదర పార్టీలకు సంపన్నానుభవాన్ని చేకూర్చుతోంది. సైద్ధాంతిక, నిర్మాణ కృషిని [illegible] చేయటం గురించి గుణపాఠాలను సమకూర్చుతోంది.

"అన్ని దేశాలలోని సోదర పార్టీలకు కనువిప్పు కల్గించే అనేక ప్రధాన విషయాలు కా. క్రుశ్చేవ్ నివేదికలో వున్నాయి. ప్రపంచ శాంతి [illegible], [illegible] సకల దేశాల ప్రజలు సాగిస్తున్న పోరాటంలో వారికి ఆ నివేదిక [illegible] కలుగజేస్తుంది. ఈ నివేదికను మన పార్టీ సభ్యులు, కార్యకర్తలు [illegible] అధ్యయనం చేయాలి. [illegible] తమ మార్క్సిజం-లెనినిజం [illegible] పోవాలి."

1956 ఫిబ్రవరి 24 శుక్రవారం
మన్మథనామ సంవత్సర
మాఘ శుద్ధ
త్రయోదశి ప. 11-27
పుష్యమి ప. 10-10

విశాలాంధ్ర

శుక్రవారం 24-2-56

# దుబారాఖర్చు

ప్రభుత్వం ఎవరిదైనా కానీయండి; మంత్రులుగా ఎవరన్నా ఉండనివ్వండి; ప్రభుత్వశాఖల్లో దుబారా ఖర్చు జరుగుతుంటే మాత్రం ఎవ్వరం క్షమించడానికి వీల్లేదు.

ప్రజల కష్టార్జితంలోనుంచి ప్రభుత్వం పన్నుల రూపేణా వసూలుచేస్తున్న డబ్బును ఎవరు దుర్వినియోగ పరుస్తున్నా, ప్రజా శత్రువులుగానే పరిగణించాల్సి వుంటుంది.

ఈ దుబారా ఖర్చు నేది ప్రస్తుతం మన దేశంలోని ప్రభుత్వ యంత్రాంగంలో అపరిమితంగా ఉంటున్నట్టు ఆడిట్ రిపోర్టుల్లోను, పబ్లిక్ ఎకౌంట్సు, ఎస్టిమేట్సు కమిటీల నివేదికల్లోనూ ఏటా అనేక విషయాలు బయటపడుతున్నాయి.

అయినా, ఏయేటికాయేడు కొత్తగానే ఉంటోంది తప్ప ఆ దుబారా ఖర్చులకుమాత్రం అంతం కన్పడటంలేదు. ఒక శాఖను గురించి చెబుతుంటే మరొకశాఖలోనో, ఒకతప్పుడు పద్ధతిని పట్టుకుంటే మరొక మార్గంలోనో కోట్లకొలది ప్రజాధనం యీనాటికీ దుర్వినియోగం చేయబడుతూనే వుంది.

తత్ఫలితంగా ప్రజల యోగక్షేమాల కవసరమైన అనేక కార్యకలాపాలు అమలు జరక్కుండా ఆగిపోవటం, ప్రజల దుస్థితి మిక్కుటమౌతుండటం మనం చూస్తూనే వున్నాం.

మొన్న ప్రజాసభలో ప్రవేశపెట్టిన 1953-54 సం॥పు ఆడిట్ రిపోర్టుకూడా ఈ విషయాన్నే వెల్లడిస్తోంది.

రక్షణ శాఖలో మోటారు బళ్లు అవసరంకంటే హెచ్చుగానే ఉన్నా, 1953-54 లో 7 కోట్ల రూపాయలుపెట్టి మళ్లీ మోటారుబళ్లు కొన్నారట. 1952 సెప్టెంబరులో 7 లక్షలు ఖర్చుపెట్టి 16 పెట్రోలు టాంకులు కడితే, అందులో పన్నెండింటిని అసలు ఉపయోగించనే లేదట. కట్టిన నాలుగూ కొద్దికాలానికే చెడిపోయి వాడకానికి పనికిరాకుండా పోయాయట.

1951 లో ఒక ప్రాజెక్టునద్ద 11 లక్షల రూపాయలు సరుకు కావలసిరాగా, 19 లక్షలు ఖర్చుపెట్టారట.

మరొక సందర్భంలో శాంక్షన్ లేకుండా సరుకు కొనుక్కొస్తే, దాన్ని త్రిప్పి పంపడానికి 28 వేల రూపాయలు ఖర్చయిందట.

ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నింటినైనా ఉదహరించవచ్చుననీ, తత్ఫలితంగా కొన్ని ముఖ్యమైన కార్యకలాపాలకు ప్రత్యేకించిన మొత్తాలు మురిగిపోయాయనీ, కోట్లాది రూపాయలు సకాలంలో ప్రజలకు ఉపయోగపడకుండా పోయాయనీ, దీన్ని అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలనీ ఆడిట్ రిపోర్టు తెలియపరుస్తోంది.

వాస్తవానికి ఇటువంటి లోపాలు ఏటా బయటపడుతూనే ఉన్నాయి. అయినా, ప్రభుత్వం సమగ్రమైన, ఖచ్చితమైన చర్యలు తీసుకోకపోవటం వల్ల అవి,మరల మరల ఆవృత్తమౌతూనే వున్నాయి.

ఈ దుబారాను తగ్గించటానికి తీవ్రమైన 'సప్లై' కార్యక్రమం చేబట్టకుండా ప్రభుత్వం ఎన్ని ప్రణాళికలు తయారు చేసినప్పటికీ, అవి నిష్ప్రయోజనమయ్యే ప్రమాదం కూడా ఉన్నది.

అందుచేత దొంగలుపడ్డ ఆరునెలలకు కుక్కలు మొరిగినట్టు కాకుండా, ముందుగానే ఈ లోపాలను సరిజేయటానికి ప్రభుత్వం పూనుకోవాలి. తాము మంజూరుచేసిన నిధితో ఒక ప్రత్యేకమైన పనిని సకాలంలో మొదలెట్టకపోతే దాని సాధ్యాసాధ్యాలను గురించి ముందుగానే తనిఖీచేయించాలి. అది అసాధ్యమనుకుంటే, తగు వ్యవధి ఉండగానే ఆ మొత్తాన్ని మరొక అవసరమైన కార్యక్రమానికి కేటాయించాలి. అంతే గాని, మురిగి పోనివ్వకూడదు. అలాగే ఎక్కడైనా ఒకచోట అనవసరంగా ఖర్చు జరుగుతూంటే దాన్ని ముందే కనిపెట్టగలిగిన యంత్రాంగం ఏర్పర్చాలి.

ఇటువంటి 'చెకప్' ఏర్పర్చి మంజూరైన నిధులు మురిగిపోకుండానూ, దుబారా ఖర్చు జరక్కుండానూ ప్రభుత్వం జాగ్రత్త పడకపోతే అభివృద్ధి కార్యక్రమాలు కుంటుబడటం, అదనపు నిధులకోసం ప్రజలపై మరింత భారం పడటం, ప్రణాళికలు జయప్రదంకాకుండా విఫలమవటం తప్పనిసరౌతుంది. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దుబారా ఖర్చు తగ్గించటానికి ప్రత్యేక శ్రద్ధ వహించి,ప్రజాధనం సకాలంలో సద్వినియోగమయ్యేలా చూడటం చాల అవసరం.

## సోవియట్‌తో పట్ల అమెరికా వైఖరి

### రాజాజీ విమర్శ

మద్రాసు, ఫిబ్రవరి 21

హైడ్రోజన్ బాంబు పాటవ పరీక్షలను ఆపాలనీ మిత్రత్వ సంధులు చేసుకోవాలనీ రష్యా చేసిన ప్రతిపాదనలపట్ల పాశ్చాత్య పత్రికలు చేస్తున్న ఆక్షేపణలు మనకెంత అర్థరహితంగా కనిపిస్తున్నాయో నిజానికంత దురదృష్టకరమైనవని రాజాజీ విమర్శించారు.

ఇంకా ఇలా అన్నారు :

హైడ్రోజన్ బాంబు పాటవపరీక్షలను ఆపాలని రష్యాచేసిన ప్రతిపాదనకు ప్రపంచంలోని మంచివారంతా తప్పకుండా స్వాగతం ఇస్తారు. అమెరికాతో మిత్రత్వసంధి చేసుకోవడానికి కూడా రష్యా ప్రతిపాదించింది. కాని ఆసంధిలో ఉత్తర అట్లాంటిక్ కూటమి దేశాలన్నీ చేరాలని షరతు పెడితే దానికికూడా అంగీకరించింది. అప్పుడు వార్సా సంధి రాజ్యాలవారంతా కూడా ఈ సంధికి ఒప్పుకోవాలని షరతు లేవదీశారు. దానికి కూడా రష్యా ఒప్పుకొంది. ఇప్పుడు మరొక కొత్తవాదన చేస్తున్నారు. జర్మనీ విభక్తమై వుంది కాబట్టి తూర్పు పశ్చిమ జర్మనీ ఆ పక్షంలోను, ఈ పక్షంలోను చేరి ఈ సంధిపై సంతకాలు పెట్టాలంటున్నారు. ఈ షరతును ఒప్పుకొనడం అంటే జర్మనీ విభజనను ఒప్పుకొనడమే నని అర్థం. అందుకని ఈ షరతును ఒప్పుకొనడానికి వీల్లేదు. దీన్నంతటినీ బట్టి చూస్తే పశ్చిమ దేశాల వైఖరి ఏమిటో మనకు అర్థం కాకుండా పోతుంది. బాంబుల పాటవ పరీక్షలను ఆపాలన్న ప్రతిపాదనకు అసలు విలువనేదైన వుంటుందాఅన్న అనుమానం కలుగుతోంది.

రష్యా మంచిపని చేయాలని ప్రతిపాదిస్తున్నందుకు సంతోషంగావుంది. ఇక అమెరికా మహాశయులు తమ శాంతిశక్తిని గుర్తించగలరనే ఆశ ఒక్కటే కనిపిస్తోంది. ఇప్పటికైనా అమెరికా ఎదుటివారి కోసం చూస్తూ కూర్చోకుండా నైతిక చొరవ చూపించి బాంబు పాటవ పరీక్షలను మానివేయ వచ్చును. అనవసర రాజకీయ వ్యాఖ్యానాలు చేయకుండా ప్రపంచ వ్యాప్తంగామిత్రత్వసంధులు చేసుకొనవచ్చును. అమెరికా ఇంకా ఒక నిర్ణయానికి రాకముందు రష్యాయే ఈపనికి పూనుకుంటే చొరవ వేరే ఇక అమెరికాకు మిగలదు. ఇంతకీ పశ్చిమదేశాల పత్రికలవారు తమవ్యతిరేక వైఖరిని విడిచిపెట్టిసుహృద్భావం పెంపొందడానికి ఎప్పటికైనా వీలు కల్పిస్తారా అని నాకు సందేహంకలుగుతోంది.

## రక్షణశాఖలో ప్రజాద్రవ్య దుర్వినియోగం

### ఆడిట్ రిపోర్టులో నిశిత విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

మోటారుబండ్లు అవసరానికంటె మించివున్న పరిస్థితుల్లోకూడా భారతప్రభుత్వ రక్షణశాఖ 1953-54 సంవత్సరంలో మోటారు బండ్లను కొనేందుకు మరొక ఏడుకోట్ల రూపాయలను ఖర్చుపెట్టి దుర్వినియోగానికి పాల్పడిందని ఆడిట్ రిపోర్టులో తీవ్రంగా విమర్శించబడింది.

రక్షణశాఖపై ఆడిట్ రిపోర్టును నేడు ప్రజాసభలో రివెన్యూ, సివిల్ ఖర్చుల శాఖామంత్రి శ్రీ యం. సి. షా సమర్పించారు.

ప్రజా ద్రవ్యాన్ని దుర్వినియోగ పరచడంలో రక్షణ శాఖాధికారులు ఎలా బాధ్యతారహితంగా వ్యవహరించారో తెలియచేసేందుకు ఆడిట్ రిపోర్టులో ఈ క్రింది కొన్ని అవకతవకలను ఉదహరించారు:

ఒక సందర్భంలో తమకు ఏరకం వస్తువు కావాలో నిర్ధారణగా గ్రహించక పోవడంవలన 25 లక్షల రూపాయలకు పైగా విలువగల వస్తువులు కొని వుపయోగించకుండా వుంచవలసి వచ్చింది. కొనేటప్పుడు అవసరమెంతో తెలుసుకోకుండా ఆర్డర్లు యివ్వడం వలన అవసరానికిమించి పరికరాలను కొనుగోలు చేయడం, అవి ఆ తరువాత [illegible] వుండిపోయిన సంఘటనలు ఆ యేడాదిలో చాల వున్నాయి.

1952 సెప్టెంబరులో ఒకచోట ఏడులక్షల రూపాయలు ఖర్చుపెట్టి పెట్రోలును నిల్వచేయడానికని 16 గిడ్డంగులను నిర్మించారు. అందులో 12 గిడ్డంగులను అసలు ఉపయోగించనే లేదు. తతిమ్మా నాలుగు గిడ్డంగులలో నిల్వ చేసిన పెట్రోలు నిర్మాణంలోని కొన్ని లోట్లవలన ఎక్కువగా ఆవిరై పోవడం సంభవించింది. అందువలన 16 గిడ్డంగులూ 1955 జనవరి నుండి వుపయోగంలో లేకుండా పోయినాయి. ఇదంతా చూస్తే సరియైన సాంకేతిక విజ్ఞానంలేని వారిని గిడ్డంగుల నిర్మాణానికి వినియోగించినట్లు స్పష్టమవుతోంది.

విమానాలకు సంబంధించిన ఇంజనీరింగ్‌లను సరిపడనివి కొనడంవలన ప్రభుత్వం రూ 33000 నష్టపడవలసి వచ్చింది. ఇవన్నీ అమెరికా యుద్ధ స్టాకులనుంచి కొన్నారు.

ఒక పని కోసం రక్షణశాఖ ఉద్యోగులు 18 లక్షల 93 వేల రూపాయల విలువగల పరికరాలను కొనుగోలుచేసి 10 లక్షల 95 వేల విలువగల పరికరాలను మాత్రమే ఉపయోగించారు. అసలు కావలసిందికూడా అంతే. కాని అంచనాలు లేకుండా కొనుగోలుచేసి ప్రజాద్రవ్యాన్ని దుబారా చేశారు.

## ఆరవ ప్రణాళిక లక్ష్యంపై మహాసభలో బుల్గానిన్ వివరణ

[1వ పేజీ తరువాయి]

విజన్లూ రిఫ్రిజిరేటర్లూ, ఉతుకుడు యంత్రాలూ ఇంకా పుష్కలంగా పెరుగుతాయి. పంచదార, మాంసం, వెన్నల ఉత్పత్తి ఇతోధికమౌతుంది.

సోవియట్ యూనియన్ జాతీయాదాయం నూటికి 60 వంతులు పెరుగుతుంది. పారిశ్రామిక కార్మికుల నిజవేతనాలు నూటికి 30 వంతులు, వ్యవసాయ కార్మికుల నిజవేతనాలు నూటికి 40 వంతులు పెరుగుతాయి. నగరాలలోనూ, గ్రామసీమల్లోనూ కూడా సెకండరీ విద్యను నిర్బంధంగా బోధించడానికి సంకల్పించాం.

నిపుణులను, సాంకేతిక మర్మజ్ఞులను ఇంకా ఎక్కువమందిని తరిఫీదు చేయడానికి పథకంవేశాం. నిపుణుల సంఖ్య నూటికి 50 వంతులూ, సాంకేతిక మర్మజ్ఞుల సంఖ్య నూటికి నూరు వంతులూ పెరుగుతుంది.

సాంఘిక భద్రత, పింఛన్లు, విద్యార్థి వేతనాలూ మున్నగు వాటికి ప్రభుత్వం వెచ్చించే ధనం 1955లో 15 వేల 400 కోట్ల రూబుళ్లుంది. అది 1960 నాటికి 21 వేలకోట్ల రూబుళ్లకు పెరుగుతుంది.

ఈ ప్రణాళికాకాలంలో సోవియట్ ప్రభుత్వం 20, కోట్ల 50 లక్షల చదరపు మీటర్ల స్థలంలో భవనాలను నిర్మిస్తుంది. ఆయా సరుకుల సాలుసరి ఉత్పత్తి పెంపుదల ఈ విధంగా వుంటుంది :

జవుళి - 727 కోట్ల మీటర్లు, ఉన్ని బట్టలు 36 కోట్ల 30 లక్షల మీటర్లు, 107 కోట్ల 40 లక్షల మీటర్ల పట్టుబట్టలు, 3 లక్షల 30 వేల టన్నుల కృత్రిమనూలు, 45 కోట్ల 50 లక్షల బూట్లజతలు, కోటీ 20 వేల రేడియో టెలివిజన్ల సెట్లు, 42 లక్షల 30 వేల సైకిళ్ళు.

పంచదార సాలుసరి ఉత్పత్తి 60 లక్షల టన్నులకుపైగా పెరుగుతుంది. మాంసం 40 లక్షల టన్నులకూ, వెన్న రెండున్నర కోట్ల టన్నులకూ పెరుగుతుంది. ఏటా 6 లక్షల 35 వేల ఎలక్ట్రిక్ రిఫ్రిజిరేటర్లూ, 5 లక్షల 28 వేల ఉతుకుడు యంత్రాలూ 40 లక్షల కుట్టు యంత్రాలూ తయారవుతాయి.

పంచవర్ష ప్రణాళిక ముగిసే నాటికి అయిదున్నర కోట్లమంది జాతీయార్థిక వ్యవస్థలో ఉద్యోగులుగా వుంటారు.

### అంతర్జాతీయ పరిస్థితి

తర్వాత ఆయన అంతర్జాతీయ వ్యవహారాలను గురించి ప్రసంగిస్తూ అమెరికా, రష్యాలు 25 సంవత్సరాల పరిమితిగల మిత్రత్వసంధి చేసుకోవాలని తాను చేసిన సూచనను ఐసెన్‌హోవర్ అంగీకరించగలరన్న ఆశాభావం తనకిప్పటికీ వున్నదన్నారు. తన ప్రతిపాదనకు అమెరికాలో సుముఖత్వం కానరానందుకు ఆయన విచారం వెలిబుచ్చారు.

భారత - బర్మా - ఆఫ్గనిస్తాన్ దేశాలలో ఇటీవల తాను చేసిన పర్యటనను ప్రస్తావించి ఆయన యిలా అన్నారు :

మనభారత బర్మా ఆఫ్గన్ మిత్రులు మన శాంతియుత ఆర్థిక ఆదర్శాలను అర్థం చేసుకొన్నందుకు చాలా సంతోషంగా వుంది.

మన కొత్త పంచవర్ష ప్రణాళికను చూసి పెట్టుబడిదారీ దేశాలలోని కొన్ని వర్గాలవారు గాభరాపడుతున్నారు.

భారత-బర్మా-ఆఫ్గన్ దేశాలతో రష్యాకు సన్నిహిత సంబంధాలున్నాయి. అమెరికా- బ్రిటన్ ఫ్రాన్సులతో కూడా సోవియట్ యూనియన్ తన సంబంధాలను పెంపొందించుకోవాలని ఆశిస్తోంది.

### వ్యక్తి ఆరాధన

మార్షల్ బుల్గానిన్ కూడా వ్యక్తి ఆరాధనను ఖండిస్తూ ఇలా అన్నారు:

ఇటీవల కేంద్రకమిటీ చేసిన కృషి సఫలమవడానికివారు పార్టీలో సమిష్టి నాయకత్వాన్ని గురించి లెనిన్ చెప్పిన సూత్రాలను తూ.చా. తప్పకుండా అమలుపరచడమే కారణం.

మార్క్సిజం లెనినిజానికి విరుద్ధమైన వ్యక్తి ఆరాధనను కేంద్రకమిటీ పూర్తిగా ఖండించింది. అంతర్జాతీయ సమస్యలైనా, జాతీయ సమస్యలైనా పార్టీ అంతరంగ వ్యవహారాలైనా సరే పరిష్కరించడంలో పార్టీ అంతా సమిష్టి నాయకత్వ సిద్ధాంతాన్నే అనుసరించింది.

అన్ని అభిప్రాయాలను సర్వతోముఖంగా విమర్శించిన మీదటనే కీలక నిర్ణయాలనన్నిటినీ తీసుకొన్నాం. సమిష్టి నాయకత్వం విషయంలో లెనిన్ నిర్వచించిన సూత్రాలను అమలు జరపడంవల్ల పార్టీ జీవనస్థాయిని కాపాడ్డంవల్లా పార్టీ ప్రమాదకరమైన తప్పిదాలు చేయకుండా రక్షణ ఏర్పడింది. కమ్యూనిజాన్ని నిర్మించడంలో నూతన విజయాలకు హామీ లభించింది.

గత అయిదు సంవత్సరాలలోనూ వ్యవసాయరంగంలో పరాజయాలు ఎదురైనమాట నిజమే. కాని మన జాతీయార్థిక విధానంలో ప్రధానమైన ఈ రంగం త్వరగా అభివృద్ధి చెందడానికి కావలసిన హంగులన్నిటినీ ఇప్పుడు సమకూర్చ గలిగామని సంపూర్ణ విశ్వాసంతో చెప్పగలుగుతున్నాం.

పందొమ్మిదవ శతాబ్దం ఆవిరి యుగం. విద్యుద్యుగమైన ఇరవైయవ శతాబ్ది ఇప్పుడు అణుశక్తి యుగంగా మారిపోతోంది. ఉత్పత్తి శక్తులను అనంతంగా పెంపొందించడానికి ఇప్పుడనేక అవకాశాలు కనిపిస్తున్నాయి.

### అణుశక్తి శాంతియుత ప్రయోజనాలు

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించడం విషయంలో మనదేశం ఇతరదేశాలకన్న మిన్నగా వుంది. ఈ ఆధిక్యాన్ని మనం ఇక ముందుకూడా నిలుపుకోవాలి సోవియట్ యూనియన్ ప్రధాన ఆర్థిక ఆదర్శాన్ని అందుకొనడానికిపంచవర్ష ప్రణాళిక పరిధులను అందుకోవడం అనేదిఒక ప్రధానఘట్టం. అంటే శాంతియుతమైన ఆర్థిక స్పర్థ ద్వారా చారిత్రకంగా కొద్ది కాలంలోనే మనం బాగా పెంపొందిన పెట్టుబడిదారీ దేశాల సగటు ఉత్పత్తిని మించిపోగలుగుతాం.

గత యుద్ధం సోవియట్ యూనియన్ అభివృద్ధిని పది పదిహేను సంవత్సరాలు వెనక్కు నెట్టింది. సోవియట్ ఆర్థిక ప్రణాళికలు ముగిసేవరకు అమెరికా నిలబడి చూస్తూ వూరుకోదు. అందుకని మనం యుద్ధానికి పూర్వంనాటికన్నా ఇంకా ప్రచండవేగంతో మన వుత్పత్తి విస్తరించవలసివుంటుంది.

మన సాంకేతికాభివృద్ధిలో ప్రధానమైనది శ్రమశక్తిని అపారంగా మింగే పనిని యంత్రమయం చేయడం. దేశంలో అనేక ప్రాంతాలలో మనం సహజసంపదలను కొంచెం ఆలస్యంగా కనిపెట్టాం. వాటన్నింటినీ పూర్తిగా వినియోగించుకోవాలి.

ఇనుమూ, మేలురకం బొగ్గూ, బాక్సయిట్లూ కజక్‌స్తాన్‌లోని కుస్తనాయ ప్రాంతంలో పుష్కలంగా వున్నాయి.

ఊరల్ కొండలలో ఇంతవరకూ కనిపెట్టిన ఇనుపగనులలోవున్న మొత్తం ఇనుముకన్న యీ కజక్‌స్తాన్ గనుల్లో ఇనుము ఎక్కువగా వుంది.

సైబీరియాలోని యాకుత్ రిపబ్లిక్ దక్షిణభాగంలో కోకుకు పనికివచ్చే బొగ్గుగనులూ, ఇనుపగనులూ విస్తారంగా బైటపడ్డాయి. యాకుతియాలోనే తూర్పు దిక్కున అపారమైన వజ్రపుగనులు కూడా వెలువడ్డాయి.

సోవియట్ పరిశోధనాలయాలు ఇతరదేశాల పరిశోధనాలయాలతోనూ, ప్రముఖ శాస్త్రజ్ఞులతోనూ ఇంకా ఎక్కువ సంబంధాలు పెట్టుకోవలసిన అవసరం వుంది.

### ధాన్యోత్పత్తి

దేశంలో ధాన్యోత్పత్తి 1960 నాటికి 18 కోట్ల టన్నులకు పెరగవలసివుంది. జనాభాకు నానాటికీ పెరుగుతున్న అవసరాలనూ, సమిష్టిక్షేత్రాలకు కావలసిన నిలవలనూ మిత్రదేశాలకు ఇతోధికంగా చేయవలసిన ఎగుమతులనూ, పశుగ్రాసానికి వినియోగించవలసిన ధాన్యాన్నీ అంతా దృష్టిలో పెట్టుకొనిచూస్తే ఈసంఖ్య సంతృప్తికరంగానే వున్నట్లు కనిపిస్తుంది.

పారిశ్రామిక పంటల ఉత్పత్తిని కూడా పెంచడానికి రష్యా సంకల్పించింది. జనుము ఉత్పత్తి మూడవవంతుకన్న ఎక్కువ పెరుగుతుంది. పత్తి సగంకన్నా ఎక్కువ పెరుగుతుంది.

పాలూ, మాంసం మున్నగువాటి వాడకం ఆనాటికన్నా ఆనాడు పెరుగుతోంది. అందుకని పశుసంపదనుకూడా బాగా పెంచవలసిన అవసరం వుంది. మాంసం ఉత్పత్తి రెట్టింపు అవుతుంది. ఉన్ని ఉత్పత్తి నూరింట ఎనిమిదిపాళ్లు పెరుగుతుంది.

అణుశక్తి విషయంలో పశ్చిమ రాజ్యాలమీద మన దిప్పుడు పైచేయి. ఈ పరిస్థితి ఇకముందుకూడా ఇలాగే వుంటుంది.

ఈ ప్రణాళికాకాలంలో 40 లక్షలమంది విద్యార్థులకు కావలసిన కొత్త పాఠశాలలను నిర్మిస్తాం.

మన ప్రణాళికనుచూసి పెట్టుబడిదారీ దేశాల్లోని కొందరు గాభరాపడుతున్నారు కాని మన మిత్రులైన చైనా మహాజాతి నూతన ప్రజాతంత్ర దేశాల నరనారీసంఘమూ మన ఈ ప్రణాళిక ముసాయిదాకు సంతోషంతో స్వాగతం ఇచ్చారు. దీన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. మన భారత-బర్మా-ఆఫ్గన్ మిత్రులు మన శాంతియుత ఆర్థికాదర్శాలను ఎంత చక్కగా అవగాహన చేసుకొన్నారో మనం చూస్తూనే వున్నాం.

కృశ్చేవ్ మహాసభకు సమర్పించిన నివేదికలో అంతర్జాతీయ పరిస్థితిపైనా, సోవియట్ అంతరంగ పరిస్థితిపైనా, మన పార్టీ అనుసరించిన పంథాపైనా ఎంత చక్కని విమర్శ చేశారో మీరు చూశారు.

సోషలిస్టు పెట్టుబడిదారీవిధానాల మధ్య శాంతియుత సహజీవనాన్ని గురించీ, యుద్ధ నిరోధావకాశాలను గురించీ, వివిధ దేశాలలో సోషలిస్టు దిశకు పరివర్తన చెందేటప్పు డుండే పద్ధతులనుగురించీ మార్క్స్-లెనిన్‌లు నిర్వచించినసిద్ధాంతాలు ఎంతప్రధానమైనవో ఎంత విశ్వవ్యాప్తమైనవో ఆనివేదికలో చక్కగా నిరూపించారు.

గత ఐదేళ్లలోనూ నూతన ప్రజాతంత్ర దేశాలలో వాణిజ్య సంబంధాలు బాగా దృఢపడ్డాయి. 1950 నాటి రష్యా విదేశాంగ వాణిజ్యంకన్న 1955 లో ఆ వాణిజ్యం రెట్టింపు పెరిగింది.

అమెరికా ఒత్తిడికిలొంగి కొన్ని పశ్చిమ యూరపు దేశాలు రష్యాతో వర్తకాన్ని తగ్గించుకొంటున్నాయి.

అయినా వీటిలో చాలా దేశాలు రష్యాకు సరుకులు అమ్మాలనీ, అక్కడనుంచి సరుకులు కొనుక్కోవాలనీ చాలా ఆశపడుతున్నాయి. ఈ దేశాలతో వర్తకం పెంపొందడం గమనార్హం.

గత ఐదు సంవత్సరాలలో సోషలిస్టు మహాశిబిరం ఇంకా బాగా దృఢపడింది. యుగోస్లావియా ప్రజలు సోషలిస్టు నిర్మాణపథంలో విజయవంతంగా పురోగమిస్తున్నారు.

పెట్టుబడిదారీ విధానంతో ఆర్థిక స్పర్థలో సోవియట్ యూనియన్‌కీ, మొత్తం సోషలిస్టు శిబిరానికీ చాలా గొప్ప అవకాశాలున్నాయి. సోషలిస్టు ఆర్థిక విధానంలో ఉత్పత్తిశక్తి పెరగడానికి ఎంతో ఎక్కువ అవకాశాలున్నాయి. సోషలిజం ఎక్కువ అభ్యుదయకరమైనది గనుక పెట్టుబడిదారీ విధానంమీద చారిత్రక స్పర్థలో సోషలిజం జయించితీరుతుందని కమ్యూనిస్టుపార్టీ, సోవియట్ ప్రజలూ విశ్వసిస్తున్నారు అని బుల్గానిన్ తమ ప్రసంగాన్ని ముగించారు.

శాస్త్రజ్ఞురాలు శ్రీమతి ఎ. ఎం. పాంక్రటోవా నిన్న మహాసభలో ప్రసంగిస్తూ, సోవియట్ యూనియన్ సాంఘిక శాస్త్రాల అభివృద్ధి బాగా కుంటుపడిందని విమర్శించారు. పార్టీ ఆర్థిక కర్తవ్యాలను నిర్వహించడానికి ఇంతవరకూ ఆర్థికవేత్తలే విధంగానూ తోడ్పడలేక పోయారన్నారు. ఆర్థిక నిర్మాణ వ్యవహారాలతోనూ, జీవితంతో వారికి సంబంధాలు పూర్తిగా తెగిపోవడమే ఇందుకు కారణమని ఆమెచెప్పారు.

### సోవియట్ పలుకుబడి

ప్రథమ ఉపప్రధాని లాజర్ కగనోవిచ్ మొన్నటిరోజున మహాసభలో ప్రసంగిస్తూ, 1952 అక్టోబరులో 19వ పార్టీ మహాసభ జరిగిన నాటినుంచీ ఉన్న క్లిష్టకాలంలో సోవియట్ అంతర్జాతీయ పలుకుబడి బాగా పెరిగిందన్నారు.

అదేకాలంలో పెట్టుబడిదారీ విధానంలో సంక్షోభం తీవ్రమైనదనీ, సామ్రాజ్యవాదుల వలస విధానం కీళ్లు సడలిపోయాయనీ ఆయన పేర్కొన్నారు.

ఆధునిక రక్షణాయుధాల విషయంలో ఒకవిధంగా రష్యా అమెరికాను మించిపోయిందనికూడా ఆయన పేర్కొన్నారు.

సోవియట్ జీతాల స్కేళ్ళు ఇప్పుడు అధికోత్పత్తికి ఏవిధంగానూ ప్రోత్సాహజనకంగా లేవన్నారు. ఆయన ఇలా అన్నారు :

మనం 1932 లో జీతాల సంస్కరణలు చేశాం. నాటినుంచి వాటిలో మార్పు రాలేదు. తత్ఫలితంగా ఎన్నో విషయాలు పనికిరానివైపోయాయి. 1944-55 మధ్య పారిశ్రామిక కార్మికుల సగటు జీతం రెట్టింపుకన్న ఇంకా ఎక్కువే పెరిగింది. కాని జీతాలస్కేళ్ళు మాత్రం అలాగే వుండిపోయాయి.

వారికిచ్చిన జీతాలలో సగం అధికోత్పత్తికి ఇచ్చిన అదనం జీతం, ఇతర బోనసులూ వగైరా రూపాల్లోనే వుంది.

## కలకత్తాలో మార్వాడీలకు లేని భయసందేహాలుబొంబాయిలో గుజరాతీల కెందుకు ?

### ప్రజాసభలో రేణూ చక్రవర్తి సూటిప్రశ్న

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

ఏకభాషారాష్ట్రమైన బెంగాలీలోని కలకత్తా నగరంలో మార్వాడీలు బెంగాలీలతోకలిసి శాంతియుతంగా జీవించ గలుగుతున్నప్పుడు గుజరాతీలు బొంబాయినగరంలో మహారాష్ట్రులతో కలిసి ఎందుకు వుండలేరో నాకు బోధపడటంలేదని కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి రేణుచక్రవర్తి నేడు ప్రజాసభలో మాట్లాడుతూ అన్నారు.

రాష్ట్రపతి ప్రసంగంపై జరుగుతున్న చర్చ సందర్భంలో సభ్యులు నేడుకూడా రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యను గురించే హెచ్చుగా తమ ప్రసంగంలో ప్రస్తావించారు.

భాషా ప్రయుక్తంగా రాష్ట్రాలు ఏర్పడినప్పుడే వివిధ ప్రజలమధ్య సోదరభావం, ఏర్పడి దేశం సమైక్యంగా వుండగలదని శ్రీమతి రేణు చక్రవర్తి అన్నారు. బెంగాల్, బీహార్ విలీనీకరణ ప్రతిపాదన అనవసర వైషమ్యాలకు దారితీస్తుందనీ, దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

శ్రీ తులసీదాస్ కిలాచంద్ (స్వతంత్ర), దేశంలో రవాణా సౌకర్యాల అభివృద్ధికి ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకోకపోవడం శోచనీయమన్నారు.

శ్రీ రాధారమణ (కాంగ్రెసు), రాష్ట్రాల పునర్నిర్మాణ, సమస్యపై ప్రభుత్వ విధానాన్ని సమర్థించుతూ దానిని వెంటనే పరిష్కరించడం అవసరమని చెప్పారు.

మౌలానా హిఫ్జుర్ రహమాన్ (కాంగ్రెసు - యు. పి.), దేశాన్ని అయిదు మండలాలుచేస్తే దేశ ఐక్యతకు ఎంతగానో ఉపయోగముంటుందన్నారు.

డాక్టర్ లంక సుందరం ప్రసంగిస్తూ రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యపై ప్రభుత్వం తీసుకున్న వైఖరి హేతుబద్ధంగా లేదని విమర్శించారు. ఇలాంటి అతి ముఖ్యమైన సమస్యపై మాస్టర్ తారాసింగ్‌తోతప్ప ఇంకే ఏయితర కాంగ్రెసేతర వ్యక్తితోనూ ప్రభుత్వం సంప్రదించలేదన్నారు. ఇప్పటికైనా తరుణం మించిపోలేదనీ, సమస్యను తృప్తికరంగా పరిష్కరించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చునని ఆయన సూచించారు.

ప్రణాళికను గురించి ఆయనప్రస్తావించి ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రజలను ఉత్తేజపరచలేక పోయిందన్నారు.

డాక్టర్ చొయిత్రాం గిద్వానీ అన్ని రాజకీయపార్టీల నాయకుల సమావేశాన్ని ఏర్పాటుచేసి రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యను తృప్తికరంగా ప్రభుత్వం పరిష్కరించాలని సూచించారు. నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి సంతాన నిరోధకార్యక్రమాన్ని అమలు జరపడం అవసరమన్నారు.

శ్రీ రఘుబీర్‌దయాల్ మిశ్రా - (కాంగ్రెసు - యు. పి.) భాషా ప్రయుక్త రాష్ట్రాలకోసం దేశవ్యాపితంగా జరుగుతున్న ఆందోళనను నిరసించారు.

చర్చ సందర్భంలో ప్రణాళికా శాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా జోక్యం కల్పించుకొని మాట్లాడుతూ ద్వితీయ ప్రణాళికలో ఉపాధులను కల్పించే విషయానికి ప్రాధాన్యత నివ్వగలమన్నారు. కుటీర పరిశ్రమలకు గ్రామీణ పరిశ్రమలకోసం 200 కోట్లను కేటాయించామని, తత్ఫలితంగా చాలమందికి ఉపాధులను కల్పించగలమని తలుస్తున్నామన్నారు.

సహకార వికేంద్రీకరణ పద్ధతులపై ఏర్పడే రాజ్యమే సోషలిస్టు రాజ్యమని తాను భావిస్తున్నట్లు శ్రీ నందా చెప్పారు.

శ్రీ హెచ్. వి. కామత్ ప్రసంగిస్తూ నేటి దేశ పరిస్థితినిగురించి ఇలా వర్ణించారు:

బొంబాయిలోనూ, మహారాష్ట్రంలోను విపరీతమైన అసంతృప్తి వుంది. ఒరిస్సాలో అశాంతి ప్రజ్వలిస్తోంది. బెంగాల్ కోపోద్రేకంతో మండిపడుతోంది. పంజాబులో అగ్నిపర్వతంబ్రద్దలయ్యే సూచనలు కనపడుతున్నాయి. గోవా అనే శ్మశానంలో శాంతి వుంది. కాశ్మీర్‌లో పౌరస్వత్వ హక్కులకూ, ప్రజల ప్రధాన హక్కులకు క్రమేణా స్వస్తిచెప్పబడుతుంది.

రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యను అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడంద్వారా పరిష్కరించాలని సూచించారు. బొంబాయిలో పోలీసులే ప్రజలను రెచ్చగొట్టినట్లు తనకు రూఢీ వార్తలు చేరాయన్నారు.

## కామన్వెల్తుతో మలయా వియ్యానికి టెంకూపార్టీ నిరసన

### ఆగ్నేయాసియా కూటమిలో సభ్యత్వానికి కూడా ప్రాతికూల్యం

కౌలాలంపూర్, ఫిబ్రవరి 22

మలయా ప్రధాని టెంకూ అబ్దుర్రహిమాన్, తాలూకు లేబర్ పార్టీ సెలంగూర్ శాఖ కార్యవర్గం వారు సమావేశమై మలయాకు ఆగ్నేయాసియా కూటమితో ఎట్టి సంబంధమూవుండరాదనీ, అలాంటి సంబంధాలను తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందనీ తీర్మానించారు.

ఆగ్నేయాసియా కూటమితో సంబంధం అంటే మలయాను యుద్ధభూమిగా మార్చడమేనని వారు తీర్మానంలో స్పష్టం చేశారు.

మలయాను కామన్వెల్తులో వుంచడానికి టెంకూ చేసుకొన్న ఒప్పందం కూడా ఎన్నికల్లో తాను ప్రజలకు చేసిన వాగ్దానాన్ని కాలదన్నినట్లే అయిందని వారువిమర్శించారు. భారత ఇండొనేషియాలలాగ మలయాకూడా తటస్థ విధానాన్ని అవలంబించి ప్రజల సౌఖ్యానికి పాటుపడాలన్నారు.

విదేశీయులలో రాజ్యాంగకమిషన్‌ను నిర్మించాలని ఒప్పందంలో వున్న అంశాన్ని కూడా కార్యవర్గంవారు తీవ్రంగా నిరసించారు. మలయా స్వాతంత్ర్య సమస్యలను మలయన్లే నిర్ణయించుకోవాలని వారు స్పష్టం చేశారు.

* * *

మద్రాసు సైదాపేటలోని వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సి. సి. అబ్రహామ్ బుధవారం నాడు మరణించారు.

## పోలీసు కాల్పులపై విచారణఏర్పాటుకు మొరార్జీ నిరాకరణ

బొంబాయి, ఫిబ్రవరి 22

గత మాసంలో బొంబాయిలో జరిగిన పోలీసు కాల్పులపై విచారణ జరిపించే సమస్యేలేదని బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్‌కు తెలియజేశారు.

పార్లమెంటు సభ్యులైన శ్రీ ఎన్. బి. చౌదరితోపాటు శ్రీ ఎ. కె. గోపాలన్ నిన్న శ్రీ మొరార్జీ దేశాయ్‌ని కలుసుకొని మెమొరాండం సమర్పించిన సంగతి పాఠకులకు విదితమే.

బొంబాయి ఘటనల సందర్భంలో పోలీసులు అరెస్టుచేసిన వారిని యిప్పుడు విడుదల చేయబోమనీ, కొన్ని న్యాయశాస్త్ర సంబంధమైన యిబ్బందు లున్నందువల్లఅరెస్టు అయిన వారిని న్యాయస్థానాలలో ప్రత్యక్షపర్చటం సాధ్యం కాదనికూడా బొంబాయి ముఖ్యమంత్రి సెలవిచ్చారట.

* * *

పెరంబూరు రైలుపెట్టెల నిర్మాణ కర్మాగారంలో తయారైన మొదటి ఏడు పెట్టెలు బయటకు వచ్చాయి.

# బజారు ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 23
(మధ్యాహ్నం గం. 1 వరకు)

### బంగారం ధరలు

| | |
|---|---|
| చేలిమి పాట్లా | 99 8 0 |
| మూసా | 99 0 0 |
| నవరసు | 64 8 0 |
| వెండి 100 తులములు | 177 0 0 |
| 1 తులము | 1 15 0 |

### ధాన్యం ధరలు

| | పాతవి | కొత్తవి |
|---|---|---|
| 24 నెంబరు | 26 0 0 | 24 0 0 |
| వంకసన్నాలు | 25 0 0 | 23 0 0 |
| 12 నెంబరు | 28 0 0 | 21 10 0 |
| అక్కుళ్ళు | 23 0 0 | 21 10 0 |
| కుసుమ | 28 0 0 | 21 8 0 |
| కొణామణి | 28 0 0 | 21 8 0 |

### బియ్యం ధరలు

| | పాతవి | కొత్తవి |
|---|---|---|
| 24 నెంబరు | 60 0 0 | |
| వంకసన్నాలు | 56 0 0 | 49 0 0 |
| 12 నెంబరు | 52 0 0 | 47, 48/- |
| అక్కుళ్ళు | 52 0 0 | 47 0 0 |
| కుసుమ | 52 0 0 | 47 0 0 |
| కొణామణి | 52 0 0 | 47 0 0 |

### అపరాల ధరలు

| | | |
|---|---|---|
| మినుములు 240 శేసులు | 58/- | 60/- |
| కందులు | | 36 8 0 |
| నల్లపెసలు (మాగాణి) | | 35 0 0 |
| పచ్చపెసలు 280 శే॥ | | 47 0 0 |
| పచ్చపెసలు(మెట్టవి) | 30/- | 44 0 0 |
| సెనగలు (దేశవాళీ) | | 38 0 0 |
| సెనగలు (పంజాబు) | | 33 0 0 |
| ధనియాలు 90శేసులు | | 31 8 0 |
| ఉలవలు | | 32 0 0 |
| ఆముదాలు | | 31 8 0 |
| పంచదార (ఉయ్యూరు) | | 87 13 0 |
| బెల్లం మణుగు | 3 8 0 | 4 10 0 |
| మిర్చి ,, | 20/- | 29 0 0 |
| నీరుల్లి ,, | 1 8 0 | 2 0 0 |
| వెల్లుల్లి ,, | | 4 8 0 |
| చింతపండు | 5 0 0 | 7 0 0 |
| నువ్వుల నూనె (మణుగు) | | 19 8 0 |
| కొబ్బరినూనె డబ్బా | | 23 4 0 |
| ,, నూనె మణుగు | | 12 13 0 |
| కొబ్బరికాయలు 1,000: | | 148 0 0 |
| పసుపుపుట్టి | | 285 0 0 |

# రేడియో

ఫిబ్రవరి 25 శని॥

**విజయవాడ: (357.1 మీటర్లలో) ఉదయం:**
6-50 స్వాగతము;
6-55 ప్రసారవిశేషాలు;
7-0 (తె. వా.);
7-15 ఉదయగానం;
8-0 (ఆం. వా.);
1-0 మద్రాసువలె;
1-30 గీతావళి;
1-40 హిందీలోవార్తలు
1-50 (తె. వా.);
4-0 వనితావాణి;
5-30 సంకీర్తనం;
6-0 ఉభయకుశలోపరి;
6-10 విరామసంగీతం;
6-15 (ప్రాం. వా.);
6-25 స్థానిక ప్రకటనలు;
6-30 గ్రామస్థులకు;
7-0 (తె. వా.);
7-15 నాటిక;
7-30 కల్పలత;
8-0 సంకీర్తనం;
8-30 రేడియోన్యూస్
8-40 కృతులు;
9-0 (ఆం. వా.);
9-30 వాద్యబృందము;
10-0 సమాప్తి.

**మద్రాసు బి. (211.3 మీటర్లలో) ఉదయం :**
6-50 స్వాగతము;
7-0 (తె. వా.);
7-15 ఉదయగానం;
7-30 బాలానందం;
8-0 (ఆం. వా.);
1-0 గీతమాలిక;
1-30 (ఆం. వా.);
1-40 గీతమాలిక,
1-50 (తె. వా.);
2-0 వీణ;
2-15 పిల్లలకు (తమిళం)
5-30 వయొలిన్;
6-0 (ఆం. వా.);
6-15 (ప్రా. వా.);
6-30 గ్రామస్థులకు;
7-0 (తె. వా.);
7-30 నాటిక (తమిళం)
9-0 (ఆం. వా.);
9-30 వీణ;
10-0 గానలహరి;
10-30 సమాప్తి.

**హైద్రాబాద్: (411.0 మీటర్లలో) ఉదయం :**
6-50 సుప్రభాత్;
6-55 కార్యక్రమవివరణ
7-0 (తె. వా.);
7-15 ఉదయగానం;
7-45 (క. వా.);
8-0 (ఆ. వా.);
8-15 (హిం. వా.);
8-45 ఘజల్, గీత్;
12-30 శాస్త్రీయసంగీత్;
12-50 (మ. వా.);
1-0 వీణ, గాత్రము;
1-30 వేణువు;
1-50 (తె. వా.);
5-30 గీతావళి;
5-45 తాళవాద్యం;
6-0 క. కార్యక్రమం;
6-30 భావసుధ,
6-40 స్థానిక ప్రకటనలు;
6-45 గ్రామసీమ;
7-0 (తె. వా.);
8-0 ఆంగ్ల ప్రసంగం;
9-0 (ఆం. వా.);
9-15 (ఉ. వా.);
9-30 శాస్త్రీయసంగీత్;
11-0 సమాప్తి.

## Chinese Classics

| | | |
|---|---|---|
| DRAGON KING'S DAUGHTER (Ten Tang Dynasty Stories) | 100 | 1 0 0 |
| CHU YUAN (Drama) By Kuo Mo-Jo | 126 | 0 12 0 |
| LI SAO AND OTHER POEMS OF CHU YUAN | 84 | 1 0 0 |
| PEACE THROUGH THE AGES (Translations from the poets of China By Rewi Ally | 206 | 1 14 0 |
| SELECTED STORIES OF LU HSUN | 254 | 1. 4 0 |

(Postage Extra)

Available at :

Visalaandhra Publishing House, Vijayawada.

AND

People's Book House, Hyderabad (Dn.)

# కాకతీయుల నాటి బయ్యావరం చెరువు

## సత్వరం మరమ్మతు చేయాలని ఇల్లెందు నియోజకవర్గ శాసనసభ్యుని విజ్ఞప్తి

ఇల్లెందు, ఫిబ్రవరి 20

ఇల్లెందుతాలూకా బయ్యావరం చెరువు నిర్మాణంవల్ల ఏటా 60 - 70 వేల ఎకరాల తరీ సేద్యానికి నీరు లభ్యమయి ప్రజలఆర్థికాభివృద్ధికి తోడ్పడగలదని, దీని నిర్మాణానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని ఇల్లెందు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కె. ఎల్. నరసింహారావుగారిలా ప్రకటిస్తున్నారు.

ఇల్లెందు తాలూకా బయ్యావరం గ్రామంలో కాకతీయులకాలంనాటి పెద్ద చెరువువుంది. ఈ చెరువు రెండు కొండల మధ్యనున్న స్థలాన్ని పూడ్చి నిర్మింపబడింది. కాకతీయుల కాలంలోను, ఆ తరువాత చాలాకాలంవరకు కూడా దీనిక్రింద 60, 70 వేల ఎకరాల భూమి సేద్యమగుచుండేదని, దీని కాలువలు పాపకొల్లు గ్రామంవరకు విస్తరించి ఉండేవని వాడుక. దీని నిర్మాణమును, శిథిలాలను జాగ్రత్తగా పరిశీలించి చూస్తే ఈ చెరువుకు వచ్చునీరు ఒక్క చుక్క కూడా వృథాగా కుండా చక్కని ప్లాన్ ప్రకారం నిర్మింపబడినట్లు స్పష్టంగా కన్పిస్తుంది. నీటివనరుకూడా చాలా ఎక్కువ. వరంగల్ జిల్లాలోని ములుగు, పాఖాల్, మానుకోట తాలూకాలలో ఏకొద్ది వర్షంపడినా ఆ తాలూకాల్లోని వాగులు నురగలు గ్రక్కుతూ ఈ చెరువులో కలుస్తాయి.

ఈ గ్రామం గార్ల ప్రాంతానికి చెందింది. జాగీర్దార్ల కాలంలో సరైన మరమ్మతులులేక చెరువు విపరీతంగా దెబ్బతిన్నది. దీని తూములకు అవసరమైన మరమ్మతులు చేయలేక క్రమక్రమంగా తూముల నన్నిటిని పూడ్చివేశారు. ప్రస్తుతం ఒక్క తూము మాత్రమే పనిచేస్తున్నది. అదికూడా మామూలు చెరువులకుండే తూముల లాంటిదే. ఈ అధ్వాన్న పరిస్థితిలో కూడా ప్రస్తుతం ఈ చెరువు నీటితో నేరుగానైతేనేమి, చిన్నచిన్న చెరువులను, కుంటలను రిజర్వాయర్సుగా చేసుకొనినైతేనేమి దాదాపు 10, 12 గ్రామాలలో 8 వేల ఎకరాలకు పైగా మాగాణి సాగుచేయబడు చున్నది. ఖమ్మం తాలూకాలోని పాలేరు,మధిర తాలూకాలోని వైరా ప్రాజెక్టులను మినహాయిస్తే దీనితో పోల్చదగినచెరువు వేరొకటి ఖమ్మంజిల్లాలోనే లేదు.

### ప్రభుత్వ నిర్లక్ష్యం

దీనికి యినుప తూములు నిర్మించి ఇరిగేషన్ శాఖ పర్యవేక్షణకు అనుమతించి సక్రమంగా నిర్వహింపబడునట్లు చూచుటకుబదులు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ తూమును అల్లాగే శిథిలావస్థలో ఉంచి రెవెన్యూ శాఖవారి సాధారణ పర్యవేక్షణక్రిందనే ఉంచుతూ వెనుకటి మాదిరిగానే నడుపుచున్నది. సరియైన మరమ్మతులు లేనందున చెరువులో వలసినంత నీరు ఉండి కూడా వృథా అయిపోతున్నది. ప్రభుత్వం సరియైన పద్ధతులలో సర్వే చేయించి ఈ చెరువుకు వచ్చునీటినంతటిని ఉపయోగంలోనికి తెచ్చు ఏర్పాటు చేసేయెడల కొద్దిఖర్చుతో దీనిని బ్రహ్మాండమైన ప్రాజెక్టుగా చేయవచ్చు. ఆహారకొరతనుతీర్చుటకు, దేశంలో ఇరిగేషన్ సౌకర్యాలను పెంచుటకు అనేక నూతన ప్లానులను తయారు చేస్తున్న తరుణంలో ప్రభుత్వం ఉన్నవాటిని పూర్తిగా ఉపయోగించుకొను మార్గమును చేపట్టకపోవడం విచారకరం.

వాడుకలోనున్న ఆ ఒక్క తూమునుకూడా, పలుతావులలో చెరువుకట్టకు బుంగలుపడి నీరు వృథాగా పోతున్న బుంగలు క్రమక్రమంగా పెరిగి అసలు చెరువుకే ప్రమాదం ఏర్పడుతున్నందువల్ల చెరువు మరమ్మతు చేయించవలసిందిగా ప్రభుత్వఉన్నతాధికార్లకురైతుసంఘం మెమోరాండాలు పంపింది. తీర్మానాలుచేసి పంపింది. రాయబారాలు జరిపింది. రైతులు కూడా ఆందోళనచేస్తూ వచ్చారు. కాని ప్రభుత్వం గత సంవత్సరం తూముకు కొద్దిపాటి మరమ్మతు చేయించడం మినహా ఏమీ చేయలేదు. రైతులు, రైతు సంఘాలు ఆందోళన చేసిననూ కదలక ప్రభుత్వం నిర్లక్ష్యం వహించినందువల్ల ఈ సంవత్సరం చెరువు అలుగుకు పెద్ద బెజ్జం పడింది. ఏ కొద్ది వర్షం పడినా నీటివత్తిడికి తట్టుకోలేక చెరువుకట్ట, అలుగు పూర్తిగా తుడిచిపెట్టుకొని పోయే ప్రమాద పరిస్థితులు ఏర్పడినవి. జరుగవలసిన మరమ్మతులు రెవెన్యూశాఖ పూనుకుంటే జరిగిపోయే పనులుకావు.

ఇకనైనా ప్రభుత్వం తన నిర్లక్ష్య స్వభావమును విడనాడి వెంటనే కదలి వర్షాకాలం వచ్చేలోపల అవసరమగు తక్షణ మరమ్మతులు చేయించడం ద్వారా చెరువును ప్రమాదంనుండి కాపాడడం అవసరం. అంతేగాక సక్రమ పద్ధతిలో సర్వేచేయించి యినుప తూములు నిర్మించటం, చెరువుకట్ట ఎత్తును పెంచి అలుగు కాల్వకు నీరు ఎక్కించుటకు అవసరమగు పనులు చేయించటంద్వారా ఈ చెరువుకువచ్చే నీరు వృథాగా పోకుండా నీరంతా ఉపయోగపడేటట్లు ఈ చెరువును అభివృద్ధిపర్చటం అవసరం.

ప్రభుత్వం తనంతట తాను కదలి పై పనులన్నిటినీ చేయదనేవిషయం గత నాల్గు సంవత్సరాల అనుభవం స్పష్టంగా రుజువుచేస్తున్నది. అందువల్ల రైతులు ప్రభుత్వానికి దరఖాస్తులు పంపి గ్రామ గ్రామాన బహిరంగ సభలు జరిపి ఆందోళన చేసి పైపనులు నిర్వహించుటకు ప్రభుత్వం తక్షణం పూనుకొనునట్లుగా చేయాలి.

# పార్టీనిధి వసూళ్ళలో పెదటగిరాల గ్రామం ముందంజ

## రు. 2000 లకు పైగా సమర్పణ

గన్నవరం, ఫిబ్రవరి 22

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా పెదవొగిరాల గ్రామంలో గతవారం రోజులనుండి తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ శాస్త్రి, స్థానిక కార్యకర్తలు కలిసి ఇంటింటికీ తిరిగి పార్టీనిధి వసూలుకు కృషి చేశారు. పార్టీ సభ్యులు, ప్రజానీకం ఎంతో ఆదరాభిమానాలతో శక్తి కొలదీ పార్టీకి విరాళాలిచ్చి తోడ్పడ్డారు. గ్రామం మొత్తంలో 200 కుటుంబాలనుండి రు. 2335-4-0వాగ్దానాలురాగా, అందులో రు.2009-12-0 నగదుగా వసూలైంది.

20 వ తేదీ రాత్రి ఈ సందర్భంలో శ్రీమతి ద్రోణవల్లి అనసూయగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు, పార్లమెంటు సభ్యులు శ్రీ కడియాల గోపాలరావుగార్కి గ్రామస్థుల తరఫున శ్రీ గుంటక పెద అప్పిరెడ్డిగారు వసూలైన నిధిని సమర్పించారు. రాష్ట్ర కమిటీ తరఫున నిధినిస్వీకరిస్తూ గ్రామ ప్రజలకు, స్థానిక కార్యకర్తలకు గోపాలరావుగారు ధన్యవాదాలు తెలియజేశారు.

సభలో అఖిలభారత కిసాన్‌సభ ప్రధాన కార్యదర్శి శ్రీ నండూరు ప్రసాదరావుగారు, కడపజిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ గజ్జల మల్లారెడ్డిగారు ప్రసంగించారు.

సభానంతరం 'భీమవరం బాలికా దళం' వారు 'అమరజీవి' బుర్రకథ చెప్పారు. తరువాత నృత్యప్రదర్శనాలుకూడా యిచ్చారు.

సభకు 4 వేలకు పైగా ప్రజలు వచ్చారు.

### తాడిపత్రి తాలూకాలో

అనంతపురం జిల్లా తాడిపత్రి తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు యస్. యస్. శర్మ, వి. ఆదినారాయణరెడ్డి, పి. వెంగమనాయుడుగార్లు తాలూకాలో యీ క్రింది గ్రామాలలో పర్యటించి పార్టీ నిధికి విరాళాలు సేకరించారు.

| గ్రామం. | జమ — | వాగ్దానాలు |
|---|---|---|
| కుమ్మెత | 20- 1-0 | |
| చింతలంపల్లె | 29-12-0 | |
| ప.కొట్టాలపల్లె | 49- 0-0 | 15-0-0 |
| నగరూరు | 26- 0-0 | |
| చందన | 44-12-0 | 15-8-0 |
| చుక్కలూరు | 42- 0-0 | 67-0-0 |
| జూటూరు | 16- 0-0 | |
| యాడికిపిన్నెపల్లె | 13- 0-0 | 2-0-0 |
| తిప్పారెడ్డిపల్లె | 13- 0-0 | 19-0-0 |
| పేములపాడు | 11- 8-0 | 9-0-0 |
| నిట్టూరు | 20 -0-0 | 36-0-0 |
| సిక్కపల్లె | 10- 8-0 | 9-8-0 |
| రు. | 295-9-0 | 173-0-0 |

# అల్లీనగరం ప్రజల త్యాగనిరతి

## కమ్యూనిస్టుపార్టీ నిధికి రు. 508 సమర్పణ

ఖమ్మం, ఫిబ్రవరి 21

ఖమ్మంజిల్లా మధిర తాలూకా అల్లీనగరం గ్రామ ప్రజలు కమ్యూనిస్టు పార్టీకి రు. 508/4 కానుకగా సమర్పించేందుకు వాగ్దానంచేశారు.

రజాకార్లు ఈగ్రామాన్ని పూర్తిగా తగులపెట్టి రు 8 లక్షల విలువగలఆస్తిని నష్టపరిచారు. నేటివరకు రైతాంగం సరిగా కోలుకోలేదు. అయినా ప్రజలు రూపాయి మొదలు రు 50 ల వరకు విరాళాలిచ్చేందుకు తమ సంసిద్ధతను వెల్లడిస్తున్నారు. స్థానిక ప్రజలు జాతీయ పోరాట కాలంలోను, తెలంగాణా రైతు పోరాటంలోను ముందు నిలచి పోరాడిన విషయం పాఠకులకు తెలుసు. (వి. వి.)

# విజయవాడ వ్యాయామ సంఘం

విజయవాడ, ఫిబ్రవరి 21

సోవియట్ యువజన ప్రతినిధులు ఉప్పలూరు వచ్చిన సందర్భంలో విజయవాడపట్టణ వ్యాయామ సంఘం సభ్యులు 50 మంది యూనిఫారాలు ధరించి బాపులపాడు గ్రామస్థులతో పాటు నిలబడి వారికి స్వాగత మిచ్చారు. సోవియట్ యువకుల ముందు కర్రసాము, కత్తి సాములను ప్రదర్శించారు. ఆ తరువాత గ్రామస్థుల కోరికపై ఉప్పలూరులో ప్రత్యేకంగా ప్రదర్శనలిచ్చారు.

# పంచాయితీ ఎన్నికలలో అభ్యర్థుల గుర్తులు

## ఆంధ్ర ప్రభుత్వ సమాచారశాఖ ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 20

పంచాయితీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తులను కేటాయించే విషయంలో రూలు 10 (3) క్రింద ప్రభుత్వం యీ క్రింది ఆదేశాలను ఇచ్చింది.

గత శాసన సభ ఎన్నికలలో యిండియా ఎన్నికల కమిషన్‌వారు ఆమోదించిన 25 గుర్తులనే అభ్యర్థులకు యిస్తారు. వీటివివరాలు దిగువను యివ్వబడినవి.

ఈ గుర్తులు చాలకపోతే, స్థానిక పరిపాలన యిన్స్పెక్టర్ జనరల్, ప్రభుత్వామోదంతో, మరికొన్ని గుర్తులను నిర్ణయిస్తారు. అఖిల భారత, లేదా రాష్ట్ర పార్టీల అభ్యర్థులకు, ప్రత్యేకంగా కేటాయించబడిన గుర్తులుంటే, వాటినే యిస్తారు. 1, 2 భాగాల్లో వున్న పార్టీలు కాక ఇతర పార్టీలు పోటీ చేసినప్పుడు 3 వ భాగంలోని గుర్తుల్లో ఏదో ఒకటి నిర్ణయించి యిస్తారు. ఎన్నికల అధికారి యీ చిహ్నాలను కేటాయిస్తారు. ఇతర పార్టీలకు, స్వతంత్రులకు, ఒక పంచాయితీలో కొన్ని గుర్తులు కేటాయిస్తే మరొకపంచాయితీలో మరొకపార్టీకి, స్వతంత్రులకు కూడా అవే గుర్తులు యివ్వడానికి అభ్యంతరం ఉండదు.

అఖిల భారత పార్టీలు, రాష్ట్ర పార్టీలు నామినేషన్ తేదీకి 3 రోజులు ముందుగా ప్రాధాన్యత ప్రకారం 3 గుర్తులు సూచించాలి. వీటిలో ఒకరొకరికి పోటీలేనివిధంగా గుర్తులను కేటాయించిన తర్వాత మిగిలిన పార్టీలకు వాళ్ళు సూచించిన ప్రాధాన్యత క్రమాన్ని దృష్టిలో ఉంచుకొని మిగిలిన గుర్తులు కేటాయిస్తారు. ఇవిగాక యింకా గ్రామంలోని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు స్క్రూటినీ రోజుకు ముందుగా అఖిల భారత, రాష్ట్ర పార్టీలకు యిచ్చినవి పోను మిగిలిన గుర్తుల్లో 3 గుర్తులను ప్రాధాన్యతప్రకారం సూచించాలి. వీటిలో ఒకరొకరికి పోటీరాని విధంగా ఎన్నికల అధికారి గుర్తులను కేటాయిస్తారు. మిగిలిన అభ్యర్థులకు మిగిలిన గుర్తులను కేటాయిస్తారు. గుర్తులు కోరడంలో పోటీవస్తే లాటరీమీద నిర్ణయిస్తారు. అయాపార్టీలకు తాము కోరుకున్న గుర్తులు రాకపోతే కేటాయించిన దానినే తీసుకోవాలి.

ఒకేవార్డులో ఒకటిగాని, ఎక్కువగాని, రిజర్వు సీట్లు లేదా రిజర్వుకాని సీట్లు వున్నప్పుడు ప్రతిపార్టీ ఎన్ని సీట్లువుంటే అంతమంది అభ్యర్థులను పెట్టవచ్చు. ఆ పార్టీ గుర్తు యీ సందర్భంలో రంగు కాగితాలమీద స్పష్టంగా ముద్రింపబడుతుంది. (తెలుపుసహా నలుపు కాగితంతప్ప) ప్రతి అభ్యర్థికీ యీ రంగు నిర్ణయం ఎన్నికల అధికారి చేస్తాడు. నామినేషన్ల స్క్రూటినీ తేదీలోగా ప్రతిపార్టీ తన అధికార అభ్యర్థుల జాబితాను, ఎన్నికల అధికారికి, అఖిల భారత రాష్ట్ర పార్టీ లైతే, యిన్స్పెక్టరు జనరల్‌కు కూడా వ్రాతమూలకంగా తెలియ జేయాలి. తమ నిర్ణయాలను తెలియజేయడానికి అధికారం పొందిన వ్యక్తుల పేర్లు కూడా వారి నమూనా సంతకాలు సహా తెలియజేయాలి. అఖిల భారత రాష్ట్ర పార్టీలు తమ అభ్యర్థుల పూర్తిజాబితాను ప్రాంతీయ యిన్స్పెక్టరుకు కూడా పంపాలి. పార్టీ సపోర్టు ఉపసంహరించుకుంటే వ్రాతమూలకంగా సకాలంలో తెలియ జేయాలి.

### అఖిల భారత పార్టీలుగా గుర్తించి. ఎన్నికల కమిషన్ నిర్ణయించిన చిహ్నాలు

కాంగ్రెసు : జోడెద్దులు, కాడి
ప్ర. సో. పార్టీ : పూరి గుడిసె
కమ్యూనిస్టుపార్టీ: కంకులు, కొడవలి
జనసంఘం దీపం

### రాష్ట్రపార్టీలుగా గుర్తించి ఎన్నికల కమిషన్ నిర్ణయించిన చిహ్నాలు

కృషికార్ లోక్ పార్టీ ధాన్యం తూర్పారపట్టే రైతు
ప్రజాపార్టీ ఉదయించే సూర్యుడు.

---

బొంబాయి నుంచి కన్యాకుమారి వరకూ పశ్చిమకోస్తా వెంబడే రోడ్డు నిర్మాణం మూడవ పంచవర్ష ప్రణాళికలో పూర్తి [illegible].

# శ్రీ డాంగేను విడుదల చేయాలి

## కర్నూల్లో 120 మంది శానిటరీ కార్మికుల ప్రదర్శన

కర్నూలు, ఫిబ్రవరి 20

ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ డాంగేను బేషరతుగా విడుదల చేయాలని నిన్న కర్నూలు పట్టణ ఎ. బి. క్యాంపుల్లోని శానిటరీ కార్మికులు సమావేశమై తీర్మానించారు.

సమావేశానికి పూర్వం శానిటరీ, మలేరియా పనివారు స్త్రీలు పురుషులు కలిసి సుమారు 120 మంది పట్టణంలోని ప్రధానవీధుల్లో ప్రదర్శనం జరిపారు.

మంజూరైన దుస్తులు వెంటనే ఇవ్వాలని, సెలవులు మంజూరు చేయాలని, ఉద్యోగాలు ఖాయపరచాలని, కార్మికపేటల్లో పోలీసుల దాడిని ఆపాలని, రాసిన అట్టలను ప్రదర్శించారు.

తరువాత పట్టణ మునిసిపల్ వర్కర్స్ యూనియన్, ఎ. బి. క్యాంపుల శానిటరీ వర్కర్స్ యూనియన్ల సంయుక్త సమావేశం జరిగింది. సమావేశానికి శ్రీ నాగప్పగారు అధ్యక్షత వహించారు. పైరెండు సంఘాల ఏకీకరణ, ప్రస్తుత సమస్యలఎడ కార్మికుల బాధ్యతలను గురించి సంఘ కార్యదర్శి శ్రీ బి. ఎస్. రామారావుగారు, కార్మికుల ఐక్యతను గురించి శ్రీ సుందరంగారు మాట్లాడారు.

తర్వాత ఎ. బి. క్యాంపుల ప్రదేశం మునిసిపాలిటీతో కలిసి పోవటంలో క్యాంపుల శానిటరీ వర్కర్స్ యూనియన్నుకూడ పట్టణ మునిసిపల్ వర్కర్స్ యూనియన్‌తో లీనంచేసి ఒకే సంఘంగా ఏర్పడి పని చేయాలని, ఇటీవల పట్టణ కార్మిక పేటల్లో పోలీసుల అక్రమ చర్యలను ఖండిస్తూ వీటిని అరికట్టాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

# విశాలాంధ్ర నిర్మాణంలో జాప్యం కూడదు

## 5 వేలమంది హాజరైన హుజూరాబాద్ సభ తీర్మానం

హుజూరాబాద్, ఫిబ్రవరి 18

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ తాలూకా రైతుసంఘం అధ్వర్యాన ఏర్పాటు చేయబడిన రాజకీయ శిక్షణాలరగతుల అనంతరం 5 వేల మందితో జరిగిన బహిరంగసభ సత్వర విశాలాంధ్రను వాంఛిస్తూ తీర్మానించింది.

రాజకీయ తరగతులలో 30 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీయుతులు బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల నరసింహారెడ్డి, సి. హెచ్. వెంకటరామారావుగార్లు అధ్యాపకులు. ఈ తరగతులు ఈనెల 12వ తేదీ నుంచి 15వ తేదీవరకు జరిగాయి.

15వ తేదీన ఏర్పాటుచేసిన బహిరంగసభకు శ్రీ కొత్త రాజిరెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు బద్దం ఎల్లారెడ్డి, సి. ఆర్. రెడ్డి, పి.నరసయ్య మున్నగువారు ప్రసంగించారు.

సభానంతరం ఖమ్మం స్థానిక దళంవారు పల్నాటియుద్ధం బుర్రకథ చెప్పారు.

### కరీంనగరు

కరీంనగరు జిల్లా రైతుసంఘ కార్యవర్గం ఈ నెల 21 వ తేదీన సమావేశమై జిల్లాలో జరుగనున్న పంచాయితీబోర్డుల ఎన్నికల్లో పోటీ చేయాలని తీర్మానించింది. సమావేశానికి శ్రీ ఎ. [illegible]రెడ్డిగారధ్యక్షత వహించారు.

### హుజూరాబాద్

కరీంనగరు జిల్లా హుజూరాబాద్ తాలూకా [illegible] ఆఫీసులో [illegible] విడిగా లంచాలవేట సాగుతున్నట్లు [illegible] రైతులు దరఖాస్తు ఇచ్చుకోటానికి వెళ్ళిన సందర్భంలో [illegible]. ఈసంగతి రైతు కార్యకర్తలు చెప్పినా [illegible] [illegible].

# బచ్చన్నపేట పంచాయితీ ఎన్నికలు

## అతివాదపక్షాల విజయం

జనగామ, ఫిబ్రవరి 21

వరంగల్‌జిల్లా జనగామ తాలూకా బచ్చన్నపేట పంచాయితీబోర్డు ఎన్నికల ఫలితాలు అతివాదపక్షాల మధ్య ఐక్యత ఎంత అవసరమో ధృవపరుస్తున్నాయి.

ఈ ఎన్నికల్లో సోషలిస్టు పార్టీ అభ్యర్థులను కమ్యూనిస్టుపార్టీ బలపర్చింది. ఫలితంగా కాంగ్రెసు ఒకేఒక సీటులో 6 ఓట్ల తేడాతో విజయం పొందింది. మిగతా 6 స్థానాల్లో సోషలిస్టు అభ్యర్థులు గెలుపొందారు.

గెలిచినవారిలో డాక్టరు అనంతాచారి, జి. యాదగిరి, పంచాల శివయ్య, పి. ఎల్లారెడ్డి, వడ్డేపల్లి ఆగిరెడ్డి, అబ్బులాయిలుగార్లు సోషలిస్టు అభ్యర్థులు, కాంగ్రెసు అభ్యర్థి వెంకట్రామారెడ్డిగారున్నారు.

ఎన్నికల్లో తమ ఓటమి ఖాయమని తేలిపోగానే కాంగ్రెసువారు 19 వ తేదీన కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీల ఆధ్వర్యానజరిగిన ఊరేగింపుపై దాడిచేసి కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ బి. నరసింలుగారి తల పగులగొట్టారు. గూండా చర్యలకు వంగ హనుమయ్య, తుమ్మల వెంకటయ్య అనువారలు నాయకత్వం వహించారు. (వి.వి.)

# అవసరాల రామకృష్ణారావుగారికి సన్మానం

తుని, ఫిబ్రవరి 19

ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక సంక్రాంతి కథానికల పోటీలలో వరుసగా రెండుసార్లు ప్రథమ ద్వితీయ బహుమతులను పొందిన కథకులు స్థానిక ఉన్నతపాఠశాలలో ప్రకృతి శాస్త్రాధ్యాపకులు శ్రీ అవసరాల రామకృష్ణారావుగారి గౌరవార్థం, స్థానిక శారదామందిరం, (కొప్పర్తి బిల్డింగ్సు) లో వివిధ ప్రజాసంస్థల సంయుక్త ఆధ్వర్యాన సన్మానం జరిగింది. సభకు ప్రఖ్యాతసంస్కృతాంధ్ర పండితులు శ్రీ యస్. వి. హెచ్. పార్థసారథిగారుఅధ్యక్షతవహించారు.

అనంతరం స్థానిక ఉన్నతపాఠశాల విద్యార్థి నాయకుడు (ఎస్. పి. ఎల్.) శాస్త్రిగారి వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

### భీమవరం

భీమవరం తాలూకా ప్రజాసోషలిస్టుపార్టీ కార్యకర్తలు ఈ నెల 20 వ తేదీన సమావేశమై ఆచార్య నరేంద్రదేవ మరణానికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించారు.

# పంజాబ్ సమస్యపై ఢిల్లీలో చర్చలు

## తిరిగి ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

అకాలీదళం నాయకులు మాస్టర్ తారాసింగ్ మున్నగువారు ప్రధాని నెహ్రూ, మౌలానా ఆజాద్, శ్రీ గోవిందవల్లభపంత్ గారలను నేడు ఆజాద్‌భవనంలో కలుసుకొని పంజాబ్ సమస్యపై చర్చలు జరిపారు.

అంతకుముందు ప్రధానినెహ్రూ, మౌలానా ఆజాద్, పండిట్ పంత్, శ్రీ ధేబర్ మున్నగువారు తమలో తాము మంతనాలు జరుపుకొన్నారు.

## సభలుసమావేశాలు

ఈ నెల 25 వ తేదీనుండి జరుగవలసిన దివి తాలూకా యువజనసంఘ వైజ్ఞానిక, ఆటల పోటీలు తాత్కాలికంగా ఆపుచేయబడ్డాయి.

## చిట్ టెండరునోటీసు

15-3-56 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు యీ క్రింది నిర్మాణ పనులకు అనంతపూరు పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే అనంతపూర్‌లో వారి ఆఫీసు వద్ద ప్రత్యేక సీల్డుటెండర్లు తీసికోబడును.

1. అనంతపూరు ఇంజనీరింగ్ కళాశాలకు 30,000 గ్యాలన్ల పరిమాణం గల రీ ఇన్‌ఫోర్స్డ్ సిమెంట్ కాంక్రీటు ప్లాట్ కాటమ్సు సర్క్యులర్ ఓవర్ హెడ్‌ట్యాంక్‌ను నిర్మించుట.

2. అనంతపూర్ ఇంజనీరింగు కళాశాలయొక్క ముఖ్యమైన భవనముల నిర్మాణమునకు.

2. 1, 2 అయిటములకు వరుసగ రు 12-3-0, రు 20-5-0 సెట్ 1 కి సేల్సుటాక్సుతో సహా చెల్లించి (ఈ సొమ్ము వాపసు చేయబడదు) దరఖాస్తు పంపిన టెండరు వివరములు ప్లాన్ షెడ్యూలు వగైరాలతోనున్న నిర్ణీత ఫారములు 1-3-56 నుండి 12-3-56 తేదీవరకు పనిచేసే రోజులలో సూపరింటెండింగ్ ఇంజనీరు ఆఫీసు మేనేజరుగారిచే యివ్వబడును.

3. 1వ అయిటమునకు టెండరుతోపాటు చెల్లించవలసిన ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము రు. 700/- (ఏడువందలు మాత్రమే) మరియు 2 వ అయిటమునకు రు 12,500/- లు.

4. కాంట్రాక్టు ఫారములు...... యల్. యస్.

సూపరింటెండింగ్ ఇంజనీర్,
అనంతపురం సర్కిల్.
అనంతపురం, 16-2-56.



ఇండియాలో మొదటిది ఇప్పుడు గూడా ప్రశస్తమైనది
మిక్కిలి నమ్మకమైనది.
ఎక్కువ బాగా చాలా కాలము పనిచేయును.
పరిశ్రమలో వాడుటకు సాధువైనది.
ప్రభాత్
★ స్టౌవులు
★ లాంతర్లు
★ వత్తులు
★ నెగవ్వాదు లాంతర్లు
Prabhat
451 ELASTIC
ప్రభాత్ ప్రొడక్ట్స్ కంపెని
నెం. 111, బొంబాయి 1.

అమ్మకపు ఏజెంట్లు : సౌత్ ఇండియా ఏజెన్సీ,
1, పెద్దనాయక్ వీధి - మద్రాసు -1

చిన్నా బిడ్డ...

1, 3 సంవత్సరముల మధ్య, శాకాహారులైన మగ బిడ్డలలో, లివర్ వ్యాధులు సామాన్యమని, మా లెక్కలవల్ల తెలియుచున్నది.

తరుచుగ అజీర్ణ వ్యాధులు, కడుపు ఉబ్బరము, చికాకు పడుట, కోపము, ఆకలి మందగించుట మొదలైన గుణములు లివర్ వ్యాధిని సూచించు లక్షణములు.

సకాలంలో జమ్మివారిని సంప్రదించండి. !

జమ్మిస్
లివర్‌క్యూర్
జమ్మి వెంకటరమణయ్య & సన్స్
జమ్మి బిల్డింగ్స్, మైలాపూర్, మద్రాసు-4.
[illegible]



JVZ-13 T6

పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులకు

# మహారాష్ట్రంలో బొంబాయిని చేర్చక పోవడానికి కారణం చెప్పగలరా?

## రాజ్యసభలో ప్రభుత్వానికి ప్ర. సో. పార్టీ సభ్యుడు శ్రీ బి. సి. ఘోష్ సూటి ప్రశ్న

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

రాష్ట్రాల పునర్విభజన సమస్యపై కాంగ్రెసు అవలంబించిన విధానంలో రాజనీతిజ్ఞత లోపించిందనీ, ఈ సమస్యను నానాగందరగోళం చేశారనీ నేడు రాజ్యసభలో ప్ర. సో. పార్టీ సభ్యుడు శ్రీ బి. సి. ఘోష్ నిశితంగా విమర్శించారు.

మహారాష్ట్రంలో బొంబాయిని ఎందుకు కలపకూడదో ఒక్క మాటకూడా ప్రభుత్వం ఎందుకు చెప్పలేకపోయిందని సూటిగా ప్రశ్నించారు.

రాష్ట్రాల పునర్విభజన సమస్యపై ప్రభుత్వ విధానాన్ని నేడు రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

శ్రీ బి. సి. ఘోష్ (పి. యస్. పి) మాట్లాడుతూ రాష్ట్రాల పునర్విభజన సమస్యలో ప్రభుత్వానికి నిశ్చిత విధానమేదీ లేదన్నారు.

ఎక్కడో కొన్నిచోట్ల కొన్ని దుర్ఘటనలు జరిగినంత మాత్రాన భాషారాష్ట్ర నిర్మాణ సూత్రాన్ని ఎందుకు వదలిపెట్టాలని శ్రీ ఘోష్, శ్రీ ఎన్. జి. రంగాగార్లు అడిగారు.

శ్రీ కె. ఎమ్. హెగ్డే (కాం - మద్రాసు) మాట్లాడుతూ దేశ ఐక్యతను కాంగ్రెసు భగ్నంచేస్తున్నదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్త మాట్లాడటం వింతగా ఉందన్నారు. భాషారాష్ట్రాలు ఏర్పడితే అక్కడ అధికారం సంపాదించవచ్చునని కమ్యూనిస్టులు అంచనాలు వేస్తున్నట్లు ఆరోపించారు. బొంబాయిలో పోలీసులు చాలా నిగ్రహంగా ప్రవర్తించారనీ, బొంబాయి ముఖ్యమంత్రి చాలా ముందుగా ఇంకా తగుచర్యలు తీసుకొని ఉండాల్సిందనీ అన్నారు. బొంబాయి ఘటనలపై బహిరంగ విచారణ కూడదన్నారు.

దేశంలోని విచ్ఛిన్న శక్తుల ఘోరాలను మన రాజ్యాంగ నిర్మాతలు గ్రహించలేదనీ, దేశ ఐక్యతకు రాజ్యాంగ చట్టంలోనే పునాదులు నిర్మించి ఉండాల్సిందనీ అన్నారు. హిందీని నిర్బంధంగా దేశంలోని విద్యార్థులందరికి నేర్పాలన్నారు. రాష్ట్రాల విభజన కార్యక్రమాన్ని నెమ్మదిమీద సాగించాలన్నారు.

శ్రీ కాకాకలేల్కర్ (నామినేటెడ్) బొంబాయిని గుజరాత్ మహారాష్ట్ర బహుభాషా ప్రాంతానికి రాజధానిని చేసి ఉండాల్సిందన్నారు. ఆ విధంగా కాని పక్షంలో మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాలు ఏర్పడిన తరువాత బొంబాయిని భారత దేశానికి రెండవ రాజధానిగా చేయాలన్నారు.

### కాంగ్రెసు వైఖరిలో లోపం

శ్రీ బి. సి. ఘోష (పి.యస్.పి. బెంగాల్) కాంగ్రెస్ మినహా మిగిలిన అన్ని తరగతులవారు రాష్ట్రాల విషయమై కాంగ్రెస్ చాల తప్పులు చేసినదనీ, నానా గందరగోళం చేసిందని అనుకుంటున్నారు. రాజనీతిజ్ఞత లోపించినందువల్ల కూడా ప్రజానీకం విముఖంగా వున్నారు.

బొంబాయిని మహారాష్ట్రలో చేర్చటానికి కొన్నివర్గాలలో భయ సందేహాలు కల్పిస్తున్నాయని ప్రభుత్వం ప్రకటించింది. అయితే భయసందేహాలు వెల్లడిస్తున్న దెవరు ? ఏ వర్గం ? దేనికి భయం ?

కలకత్తాలోని ప్రజలను బైటనుండి వచ్చిన వ్యాపారస్తులు దోచుకుంటున్నారని చెప్పవచ్చు. అల్లా అంటే మార్వాడీలు భయపడతారా ? కలకత్తాను కేంద్రపాలిత రాష్ట్రంగా చేయవలసిందని వారుకోరుతున్నారా? గోటిపాటంత భూభాగాన్ని ఎక్కడ కలిపితే ఏమి పోయిందని కొందరంటున్నారు. అయితే బొంబాయిని మహారాష్ట్రంలో కలపడానికి ఇంతరభస దేనికి ?

చిక్కుల్లోపడ్డ కాంగ్రెసును బైటకు లాగడానికి వేసిన రాజకీయ ఎత్తుగడే బహుభాషా రాష్ట్ర నిర్మాణ ప్రతిపాదన అని స్పష్టం. ఈ ప్రతిపాదన చేసినవారు పరస్పరానుమానాలతోనే బయలు దేరారు. తెరవెనుక ఉండి, నిజాయితీ లేని మనస్సులతో బయలుదేరదీసిన ఈ నినాదంవల్ల ఎట్టి ప్రయోజనం సిద్ధించదు."

శ్రీ అహ్మద్ సయిద్‌ఖాన్ (కాం- యు. పి.) మాట్లాడుతూ ప్రతివారినీ సంతృప్తిపరచచూడటమే ప్రభుత్వం చేసిన లోపమన్నారు. రాష్ట్రాల పునర్నిర్మాణం విషయమై కొన్ని తాత్కాలిక నిర్ణయాలు చేయడం మంచిదన్నారు.

శ్రీ ఎన్. జి. రంగా (కాం - ఆంధ్ర) మాట్లాడుతూ 1955 సంవత్సరం స్వతంత్ర భారతావనికి మహోజ్వల సంవత్సరమనీ ముఖ్యంగా అంతర్జాతీయరంగంలో అనేక విజయాలు పొందిందనీ అన్నారు.

### భాషారాష్ట్రాల కనుగుణ్యంగా ప్రజాభిప్రాయం

రాష్ట్రాల పునర్నిర్మాణవిషయంలో ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో ప్రస్తుతించదగినవిధంగా ప్రవర్తించిందని అన్నారు. "ఇటీవల కొన్ని ఘటనలు జరగడంతో బహుభాషా రాష్ట్రాలను ఏర్పరచాలని ప్రతిపాదనచేశారు. భాషారాష్ట్ర విభజనకు ప్రజాభిప్రాయం చాలా అనుకూలంగా ఉంది. అందుచేత ఏవో కొన్ని ఘటనలు జరిగినంతమాత్రంచేత భయపడిపోనక్కర్లేదు. బహుభాషా ప్రాంతాలను ఏర్పాటుచేయాలని ఆయా ప్రాంతాలవారు అనుకుంటూంటే ఆవిధంగానే ఏర్పాటు చేసుకోవచ్చును. కాని భాషారాష్ట్రాలను ఏర్పాటు చేసుకోవాలనే చోట అదేవిధంగా ఏర్పడనివ్వండి !"

పంచవర్ష ప్రణాళిక గురించి శ్రీ రంగా మాట్లాడుతూ వ్యవసాయ [illegible] ద్వితీయ ప్రణాళిక ఈ [illegible] లేదన్నారు. కనిష్ట భూపరిమితి ఆరు ఎకరాలుగా నిర్ణయించడం వలన సగటున ఒక్కొక్క గ్రామీణ కార్మికునికివచ్చే రు 100/- కూలిరేటు పల్లెటూళ్లో ఒక వ్యవసాయదారుని కుటుంబాని కంతకూ కలిపివస్తుంది. ఇది చాలా అన్యాయం అన్నారు.

శ్రీ దేవకీనందన్ నారాయణ (కాం - బొంబాయి) మాట్లాడుతూ ద్వితీయ ప్రణాళిక నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తుందనే హామీ లేదన్నారు. బొంబాయి ఘటనలపై ఒకవేళ విచారణ జరిపితే ఇప్పుడు తెలిసినదానికంటె అదనంగా తెలిసేదేమిటి ? మానుపట్టిన గాయాలను రేపడం తప్పితే మరే ఫలితం లేదని అన్నారు.

### ప్రకటనముందు అరెస్టులు

శ్రీ నారాయణరావు దేశముఖ్ (డెమోక్రాట్) బొంబాయి భవితవ్యంపై ప్రభుత్వ ప్రకటన వెలువడడానికి ముందుగా సుమారు 1000 మంది సంయుక్త మహారాష్ట్ర వాదులను ప్రభుత్వం అరెస్టు చేయడమే ఈ అల్లకల్లోలానికి కారణమన్నారు. ఈ అరెస్టులు జరగకపోతే ప్రజల ప్రదర్శనలు శాంతియుతంగానే జరిగి వుండేవన్నారు.

లక్ష్మణ్ సింగ్ జీ (సుంగాన్పూర్ - డెమోక్రాట్) మాట్లాడుతూ ఇండియా ఎల్లప్పుడూ పంచశీలసిద్ధాంతాన్ని వల్లవేస్తే దాని విలువ తగ్గిపోతుందన్నారు.

కాశ్మీర్ సమస్య గురించి మాట్లాడుతూ యథాతథస్థితిని సరిహద్దును కొలది మార్పులతో అంగీకరించడమో లేక అంతర్జాతీయ పర్యవేక్షణక్రింద జనవాక్యనిర్ధారణ అంగీకరించడమో ఏదో ఒకటితప్ప వేరుమార్గం లేదన్నారు. చైనాను ఐ. రా. స. లో చేర్చుకోవాలన్నారు. సింహళ భారతీయుల సమస్యనుగురించి మాట్లాడుతూ భారతదేశానికి, సింహళం స్వాతంత్ర్యాన్ని అరికట్టే ఉద్దేశం ఎంతమాత్రం లేదని స్పష్టం చేయాలన్నారు.

# "మొరార్జీ ఆరోపణలపై విచారణ జరిపితీరాలి"

## బొంబాయి సంఘటనలపై ప్రజాసభలో మాట్లాడుతూ శ్రీఎస్.సి. చటర్జీ డిమాండు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

"బొంబాయి ఘటనల గురించి బహిరంగ విచారణ జరిపించాలి; లేదా ముఖ్యమంత్రి మొరార్జీ దేశాయి చేసిన ఆరోపణలను ఉపసంహరించాలి" అని హిందూమహాసభ నాయకుడు శ్రీ ఎన్. సి. ఛటర్జీ నేడు ప్రజాసభలో మాట్లాడుతూ అన్నారు.

రాష్ట్రపతి ప్రసంగంపై నేడుకూడ ప్రజాసభలో చర్చసాగింది.

శ్రీయు.ఎన్. బర్మన్, బెంగాల్-బీహార్ లీనీకరణ ప్రతిపాదనను బలపరిచారు. కమ్యూనిస్టులు ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తున్నట్లు ఆరోపించారు.

శ్రీ ఎన్. సి. చటర్జీ (హిందూ మహాసభ - బెంగాల్) మాట్లాడుతూ ఈసమస్యపై రాష్ట్రపతిఎట్టిమార్గాన్నీ చూపలేదన్నారు. రాష్ట్రాల విభజనకు సంబంధించి నంతవరకు ప్రభుత్వ ఆలోచనలు చాలగందరగోళంగా ఉన్నాయని అన్నారు.

దేశాన్ని పరిపాలకవర్గపార్టీగాను, పరిపాలకవర్గ పార్టీని దేశంగాను చిత్రించి నల్గురు సభ్యులు జాతీయ సమస్యలన్నింటిపై నిర్ణయాలు తీసుకోడం ఫాసిస్టు విధానంతప్ప వేరు కాదని అన్నారు.

ఇంకా ఇలా అన్నారు :

ప్రధానినెహ్రూను బొంబాయి వెళ్ళి ఆ నగర సమస్యాపరిష్కారానికి ఒక రౌండు టేబులుసభ జరపమనండి. వీలైతే బొంబాయిని బహుభాషా రాష్ట్రంగా చేయండి. అదికాకపోతే బొంబాయిని ముందు నగరరాష్ట్రంగా చేయండి. ఆ తరువాత అక్కడ ఎన్నుకోబడిన ప్రతినిధులు ఏ భాషా ప్రాంతంలో బొంబాయిని లీనం చేయాలో నిర్ణయిస్తారు.

బొంబాయి ఘటనలపై విచారణ జరపాలి. అది కాని పక్షంలో బొంబాయి ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలను ఉపసంహరించుకోవాలి.

### నిజాయితీలేని ప్రకటన

బీహారు - బెంగాల్ రాష్ట్రాల లీనీకరణ గురించి, ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చేసిన ప్రకటనలో నిజాయితీ కనపడదు. ఏ విలీకరణ అయినాసరే ప్రజాభిప్రాయాన్ని ముందు తెలుసుకోవాలి. అంతేకాని వారిమీద రుద్దకూడదు.

పంజాబ్ విషయంలో రాష్ట్రాల కమీషన్ సిఫారసులనే అమలు జరపాలి. పంజాబు ప్రాంతీయ సమితులను ఏర్పాటు చేయాలని అంటున్నారు. అయితే వీటికి [illegible] విషయం మాత్రం అప్పగించ [illegible]. తూర్పుపాకిస్తాన్‌నుండి శరణార్థులు రాకుండా పాక్ - భారత సరిహద్దులను [illegible] పాక్ హైకమీషనర్ శ్రీ [illegible] సూచించారు. [illegible] అల్పసంఖ్యాకుల [illegible] చేస్తే వారికి శాశ్వత నరకం కల్గించడం తప్పవేమకాదు. కచ్ వద్ద పాక్ సైనికులు భారత భూభాగం ఆక్రమించిన వార్తలు వచ్చాయి. భారత్ పాక్ దేశాల మధ్య కలహాలను రేపెట్టడానికి ఇతరదేశాలు ప్రయత్నిస్తున్నాయి."

శ్రీ ఎన్. డబ్ల్యు. వాధ్వాని (కాం- సౌరాష్ట్ర) బొంబాయి ఘటనలపై విచారణ అనవసరమన్నారు. బొంబాయి నగరంలో ప్రశాంత పరిస్థితులను నెలకొల్పడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను బలపరిచారు.

గియానీ గురుముఖ్ సింగ్ ముసాఫిర్ (కాం-పంజాబు) దేశ ఐక్యత రాష్ట్రాల పునర్విభజనలో ప్రధానాంశంగా ఉండాలన్నారు. ఏ ఒక భాషకు అన్యాయం జరగని పరిస్థితిలో బహుభాషారాష్ట్ర ముండటంవలన నష్టం లేదన్నారు.

శ్రీ తులసిదాస్ కిలాచంద్ (స్వ- బొంబాయి) సత్వర దేశపారిశ్రామాభివృద్ధి విషయంలో ప్రైవేటు పెట్టుబడిదారులకు ఎంత ఆసక్తి, అవకాశము ఉన్నదో ద్వితీయ ప్రణాళిక గుర్తించలేదు. కంపెనీల బిల్లు, భీమా వ్యాపారం జాతీయకరణలు ప్రభుత్వ ఆర్థికవిధాన స్వభావాన్ని తెలుపుతున్నవని అన్నారు.

# నోట్లముమ్మరాన్ని అరికట్టడానికి బ్రిటిష్ ప్రభుత్వ చర్య

## కామన్సు సభ ఆమోదం

లండన్, ఫిబ్రవరి 21

బ్రిటన్‌లో నోట్లముమ్మరాన్ని అరికట్టడానికి బ్రిటిష్ ప్రభుత్వం పైకొనసున్న చర్యకు కామన్సు సభవారు నేడు ఆమోదించారు. ఇందుకు అనుకూలంగా 325 వోట్లు ప్రతికూలంగా 259 వోట్లూ వచ్చాయి.

ఆర్థిక సంక్షోభాన్ని ఆపడం ఈ ప్రభుత్వానికి చాతకాదని ప్రభుత్వాన్ని అభిశంసిస్తూ లేబర్ పక్షంవారు ప్రతిపాదించిన సవరణ ఓడిపోయింది.

[illegible] 70 కోట్ల పౌన్లు [illegible] బ్రిటిష్ ప్రభుత్వం చేసిన నిర్ణయానికి ఈ విధంగా ఆమోదం లభించింది.

వాయిదాలపద్ధతిపై పై వస్తువులు కొనాల్సి ఉంటే [illegible] పెద్ద వాయిదాలు కట్టవలసివుంటుంది.

ఈ [illegible] ప్రభుత్వం ప్రతిపాదించిన [illegible] వోట్లు [illegible] పోయింది.

భారత-బర్మా అప్పు ఒప్పందాన్ని బర్మా పార్లమెంటు ప్రజాసభ ఆమోదించింది.

# 'పాడ్ బేత్' ఘటనలు

## పాక్ ప్రభుత్వప్రతినిధి కథనం

కరాచీ, ఫిబ్రవరి 22

కచ్ భూభాగంలోని 'పాడ్ బేత్'ను పాకిస్తాన్ సైనికులు ఆక్రమించుకొన్నారనటం అసత్యమంటూ పాక్ ప్రభుత్వ ప్రతినిధి నేడొక ప్రకటన చేశారు.

భారత సైనికులకు, పాక్ సైనికులకు మధ్య ఎలాంటి సంఘర్షణలు జరగలేదనీ, పాక్ సింధు పోలీసులకు, భారత సైనికులకు మధ్య మాత్రం సరిహద్దు ప్రాంతంలో ఘర్షణ జరిగిందనీ ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# మలయాలో కమ్యూనిస్టు స్థావరాలపై దాడి

సింగపూర్, ఫిబ్రవరి 22

బ్రిటిషు, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలకు చెందిన జెట్ విమానాలు కమ్యూనిస్టు స్థావరాలపై అగ్నివర్షం కురిపించి, 12 మంది కమ్యూనిస్టులను హతమార్చినట్లు నేడిక్కడ విడుదలయిన ప్రభుత్వ ప్రకటన తెలుపుతోంది. 12 లక్షల పౌనుల బరువుగల మందుగుండును కమ్యూనిస్టు స్థావరాలపై ఆ విమానాలు కురిపించాయట.

# కమ్యూనిస్టులకు మలయా ప్రధాని విజ్ఞప్తి

కౌలాలంపూర్, ఫిబ్రవరి 22

మలయా దేశీయ భద్రత, రక్షణ శాఖలు యిప్పుడు తన చేతిలోకి వచ్చాయనీ, అందువల్ల కమ్యూనిస్టు నాయకుడు చెన్ పెంగ్ లోగడ చేసిన వాగ్దానం ప్రకారం వెంటనే ఆయుధాలు అప్పగించి లొంగిపోవాలనీ, మలయా ప్రధాని టెంకూ అబ్దుర్రహిమాన్ విజ్ఞప్తి చేస్తూ నేడు రేడియోలో ప్రసంగించారు.

# అంటార్కిటిక్ ప్రాంతాలపై ఆధిపత్యం

## చిలీ ప్రభుత్వ గొంతెమ్మ కోర్కె

శాంటియాగో (చిలీ) ఫిబ్రవరి 22

అంటార్కిటిక్ ప్రాంతాలను అంతర్జాతీయంచేసి, ఐ. రా. స. పాలనక్రింద వుంచాలని కోరుతూ భారత ప్రభుత్వం ఐ. రా. స. లో ప్రవేశపెట్టనున్న ప్రతిపాదనను చిలీ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని ఇక్కడ అధికార ప్రకటన వెలువడింది.

ఆ ప్రాంతాలన్నింటిపైనా చిలీ దేశానికి సార్వభౌమాధికారం ఉందనీ, కనుక భారతదేశ ప్రతిపాదనను వ్యతిరేకించమని ఐ.రా.స. లోని తమ ప్రతినిధికి చిలీప్రభుత్వం నేడు వర్తమానం పంపింది.

దక్షిణ అమెరికా ప్రాంతంలోని అంటార్కిటిక్ భూభాగాలలోనికొన్ని ప్రాంతాలను గురించి బ్రిటన్, చిలీ అర్జంటీనాలు చాలా కాలంగా కీచులాడుకొంటున్న సంగతి పాఠకులకు విదితమే.

# ఫ్రెంచి సైనికులపై అల్జీరియా జాతీయవాదుల ముట్టడి

అల్జీర్స్, ఫిబ్రవరి 22

తూర్పు అల్జీరియాలో అల్జీరియా జాతీయ సైనికులు ఫ్రెంచి సైనిక దళాన్ని ముట్టడించి, 14 మంది ఫ్రెంచి సైనికులను హతమార్చారని ఇక్కడకు వార్త చేరింది.

# పశ్చిమ బెంగాల్‌లో శాసనోల్లంఘనోద్యమం

## విలీనీకరణకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 24 న ప్రారంభించాలని నిర్ణయం

కలకత్తా, ఫిబ్రవరి 22

పశ్చిమ బెంగాల్‌లో ఫిబ్రవరి 24వ తేదీనుంచి శాసనోల్లంఘనోద్యమం ప్రారంభించాలని భాషాప్రయుక్త రాష్ట్రాల సంఘంవారు నిశ్చయించారు. అదే తేదీన సర్వవ్యాప్త సమ్మెకు కూడా పిలుపు యిచ్చారు. ప్రజలు కోరుతున్న భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణానికి ప్రభుత్వం అంగీకరించేంతవరకు ఆ ఉద్యమం కొనసాగుతుందని పశ్చిమ బెంగాల్ భాషాప్రయుక్త రాష్ట్రాల సంఘ కార్యదర్శి శ్రీ మోహిత్ మైత్రా నేడు ప్రకటించారు.

# బైరాగి ఎత్తుకు పోయిన బాపట్ల బాలుడు

## "విశాలాంధ్ర" కార్యాలయం ద్వారా తిరిగి తల్లిదండ్రులకు అప్పగింత

విజయవాడ, ఫిబ్రవరి 23

నిన్నటి విశాలాంధ్ర పత్రికలో "దారితప్పిన బాలుడు" అనిఫోటోతో సహా ప్రకటించబడిన "మహబూబ్ పాషా" అనే కుర్రవాణ్ణి అతని తల్లిదండ్రులకు విశాలాంధ్ర కార్యాలయంలో తిరిగి అప్పగించినవార్త అందజేస్తున్నందుకు చాల సంతోషిస్తున్నాం.

ఈ పిల్లవాడి అసలు పేరు మస్తాన్ పాషా.

జనవరి 31 వ తేదీన యీ పిల్లవాణ్ణి ఒక బైరాగి ఎత్తుకుపోయి, మంగళగిరి కొండలమీద దాచిఉంచినట్టు తెలుస్తోంది.

మస్తాన్ పాషా వయస్సు అయిదేళ్ళు. తండ్రిపేరు షేక్ రహీంతుల్లా. బాపట్లలోని ప్రభుత్వ వ్యవసాయ శాఖలో ట్రాక్టరు డ్రైవరుగా పని చేస్తున్నారు. లోగడ ఆదోనిలో కూడ ఇదే ఉద్యోగం చేస్తుండేవారట.

జనవరి 31 వ తేదీన బాపట్లలోని ఆంజనేయస్వామి గుడివద్ద ఉన్న ఒక బళ్ళోనుంచి ప్యాసెకని మస్తాన్ పాషా బయటికిరాగా, ఒక బైరాగి "కాసీ యిస్తాను రమ్మని" పిలిచి, సంచిలోవేసుకుని ఎత్తుకుపోయాడు. రహస్యంగా కుర్రవాణ్ణి తీసుకొచ్చి, మంగళగిరి గుట్టలమీద మకాం పెట్టాడు.

పాషా ఒంటిమీద బట్టలు మినహా ఇంకేమీ వస్తువులులేవు. ఐనా బైరాగి ఎందుకు ఎత్తుకుపోయి వుంటాడో మాత్రం ఎవ్వరికీ అర్థంకావడంలేదు.

రెండు, మూడు రోజులు గడిచిన తర్వాత మంగళగిరి గుట్టలమీద తిరుగాడుతున్న కొంతమంది యానాదులు బైరాగివద్ద కుర్రవాడు కేకలుపెడుతుండటం విన్నారు. "బైరాగేమిటి? ఒంటరిగా కుర్రవాణ్ణి పెట్టుకొని ఉండటమేమిట" అని అనుమానించారు.

వెంటనే మంగళగిరి పోలీసులకు రిపోర్టు చేశారు. పోలీసుల రాకను బైరాగి పసికట్టాడు. పాషాను అక్కడే వదిలేసి పరారయ్యాడు. ఒక పోలీసు ఆ కుర్రవాణ్ణి తన యింటికి తీసుకుపోయి కొన్నాళ్లు మంగళగిరిలోనే వుంచాడు.

ఒకనాడు షేక్ మస్తాన్ అనే మంగళగిరి వాస్తవ్యుడు ఏదో పనిమీద ఆ పోలీసు ఇంటికిరాగా, పాషా ఆయన్ని చూచి "నాన్న" "నాన్న" అని వెంటబడ్డాడు. పాషా విషాదగాథను విని జాలివేసిన మస్తాన్ గారు అతనిని యింటికి తీసుకుపోయి వుంచాడు. కొన్నాళ్ళు గడిచాక షేక్ మస్తాన్ గారిభార్య విజయవాడలో బంధువుల యింటికి పాషాను కూడ వెంటబెట్టుకు వచ్చింది. ఈమె విజయవాడ వచ్చి అయిదు రోజులయింది. అదే వీధిలో కాపురముంటున్న యాసీంఖాన్‌గారు కుర్రవాడి విషయం తెల్సుకుని పత్రికాముఖాన ప్రకటించితే అతని తల్లిదండ్రులకు తెలుస్తుందని చెప్పి, వచ్చి 'విశాలాంధ్ర'లో ప్రకటించవలసిందిగా సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారిని కోరారు. వారు పత్రికలో ఉచితంగా ప్రకటన వేయడానికి అంగీకరించారు. 22 వ తేదీ 'విశాలాంధ్ర'లో కుర్రవాడి బొమ్మ, ఇతర వివరాలూ ప్రకటించారు.

ఆ ప్రకటనను చూచుకొని, [illegible] 22 వ తేదీ ఉదయం [illegible] బాపట్లనుంచి కుర్రవాడి తండ్రి, [illegible] విజయవాడలోని విశాలాంధ్ర కార్యాలయానికి వచ్చారు. తండ్రిని [illegible] కుర్రవాడికి ఎక్కడలేని సంతోషం కల్గింది. కళ్ళవెంట ఆనందబాష్పాలు రాల్చారు. [illegible] తండ్రి [illegible] ఎక్కి కూర్చున్నాడు.

తండ్రి, [illegible] ఎంతో సంతోషంతో కుర్రవాణ్ణి తీసికెళ్ళారు.

—

మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో ధనద్రవ్యనీతి అనుసరించి, 500 కోట్ల రూపాయల నోట్లను భారత ప్రభుత్వం అచ్చువేసిందని రాజ్యసభలో ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బలిరాంభగత్ చెప్పారు.

# సవరణ

19-2-56 తేదీ విశాలాంధ్ర పత్రిక 7 వ పేజీలో ప్రకటింపబడిన షెడ్యూల్ I (రూలు 2(1)(a)), ఫారం 1 నోటీసు (రూలు 3) లో రాజ్యసభకు, విధాన సభకు ఎన్నికైన సభ్యులనుండి 4 సీట్లకు ఎన్నుకోవలసిన విషయమునకు సంబంధించిన ప్రకటనలో యీ క్రింది విషయమును కలిపి చదువుకోవలెను.

సదరు నామినేషన్ కాగితములు 1956 మార్చి 1 వ తేదీ గాని, అంతకు ముందుగా గాని ఉ. 11 గంటలనుండి సా. 3 గంటల వరకు దాఖలు చేయవలెను.



"ప్రపంచమంతటా అత్యధికముగా అమ్మబడు క్యామెరా"

గుండీ ఒత్తుకునే స్వభావం [illegible] ఫోటో [illegible] అగ్ఫా సలర్ [illegible] లెన్స్ (ఫ్రంట్-సెల్ ఫోకస్) గల ఈ క్యామెరా [illegible] మిక్కిలి యోగ్యమైనది.

F 4·5/85 mm. వెల రూ 126
F 4·5/85 mm. (ప్రాంటోర్ షట్టర్) రూ 153
(ప్రాసిక పన్నులు కాకుండా)

ఐసోలేట్ I
అగ్ఫా ఇండియా లిమిటెడ్
బొంబాయి న్యూ ఢిల్లీ కలకత్తా మద్రాసు

IGFA-66-4 TEL

మరి మీరు చూశారా?
విక్రమ్ ప్రొడక్షన్స్ వారి
తెనాలి రామకృష్ణ
డైరెక్షన్: B. S. రంగా



3 వ వారం
తెలుగులో రంగులచిత్రం
చూడడానికి
యింతకు మించిన తరుణందొరకదు
మోడరన్ థియేటర్స్ వారి
ఆలీబాబా 40 దొంగలు
డైరెక్టరు టి. ఆర్. సుందరం బి.ఏ. బియస్.సి (టెక్సు)
3 వ వారం
విజయనగరం..విశాఖపట్టణం...కాకినాడ..రాజమండ్రి..భీమవరం..విజయవాడ..
బందరు..గుంటూరు..తెనాలి..నెల్లూరు..కడప..కర్నూలు.....
2 వ వారం
హైదరాబాద్...సికిందరాబాద్...వరంగల్..
నేటినుండి
ముబారక్-బళ్లారి...గోపాలకృష్ణ-ఏలూరు
పూర్ణా రిలీజు

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త:— కాట్రగడ్డ రాజగోపాలరావు—ముద్రణ: ప్రజాశక్తి ఆర్ట్ ప్రింటర్స్, బకింగ్‌హాం పేట, విజయవాడ. సంపాదకవర్గం:— మోటూరు హనుమంతరావు, (అధ్యక్షులు) [illegible], కాట్రగడ్డ రాజగోపాలరావు.